కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

visit us @ http://epaper.suryaa.com
శుక్రవారం | 17 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 26
| పేజీలు 10+12+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


# అప్పటి తెలంగాణ

2014కి ముందు ఎట్లుండే తెలంగాణ

## కరువు, కరెంటు కోతలతో దెబ్బతిన్న పత్తి, వరి రైతులు

నవంబరు, 14, 2011, ఈటీవీ

పత్తి, వారి పంటలు రైతులని నిలువునా ముంచేశాయి. వర్షాభావానికి తోడు, విద్యుత్ కోతలు అన్నదాతలను కృంగదీసాయి. పంటలు ఎండిపోయెను పెట్టుబడి రాక అప్పుల్లో కూరుకుపోయేటున్నారు. కొలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.



## రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ కోత, ఈ రోజు నుంచే అమలు



ఆగష్టు 21, 2012. వన్ ఇండియా తెలుగు

హైదరాబాద్: రాష్ట్రంలో విద్యుత్ కోత మరింత పెరిగింది. విద్యుత్ కో... సమయాలను ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ప్రకటించిం... విద్యుత్ కోత సమయాలు మంగళవారం నుంచే అమలులోకి వస్తా...



## ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్న అనధికారిక విద్యుత్ కోతలు ఎప్పటి నుంచి అధికారంగా అమలుకానున్నాయి

జులై 31, 2012. ఈటీవీ

ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న అనధికార విద్యుత్ కోతలు ఇక మీదట అధికారంగానే అమలు కానున్నాయి. ఎంపీడీసీఎల్ పరిధిలోని 5 జిల్లాలకు భారీ విద్యుత్ కోత. తెలంగాణలోని 5 జిల్లాలకు భారీ విద్యుత్ కోత అమలులోకి రానున్నది. వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాదు, కరీంనగర్ లో కోతలకు ఆదేశాలు జారీచేశారు.

# ఆ చీకటి రోజులు మళ్లీ మనకొద్దు

## హైదరాబాద్‌లో కరెంటు కోత

అక్టోబర్ 08, 2013. సాక్షి

రాష్ట్ర విభజనను నిరసిస్తూ సీమాంధ్ర విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ప్రభావం హైదరాబాద్‌పై పడింది. ప్రధాన విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి నిలిచిపోవడంతో గ్రేటర్ కోటాకు కోత పడింది. డిమాండ్ కు సరఫరాకు మధ్య భారీ వ్యత్యాసం ఏర్పడటంతో విడతల వారీగా కోరేసిటీలో రెండు గంటలు, శివారు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు.



కేంద్రాలు, కార్పొరేషన్లలో విద్యుత్ క... ఉంటుంది. హైదరా...





## తెలంగాణలో మరింత పెరిగిన విద్యుత్ సంక్షోభం

డిసెంబర్ 09, 2011. ఈటీవీ

చలి కాలం లోను ఏడ పెడ కరెంట్ కోతలు తప్పట్లేదు విద్యుత్ వాడుకదారులు పగలు మాత్రమే కోత విధిస్తున్న పంపిణీ సంస్థలు ఇక రాత్రిళ్ళు అందుకు సిద్ధమైనాయి.



## ఖరీఫ్ కి కరెంటు కోతలు తప్పేలాలేవు




## మళ్లీ కరెంట్ కోతలు

జులై 31, 2013. సాక్షి

## కోతల కాలం: వర్షాలు మొహం చాటేయడంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిపోతుంది

జూన్ 26, 2011. టీవీ 5

జలవిద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో డిమాండ్ కు తగ్గ సప్లై చెయ్యలేక ట్రాన్స్కో అధికారులు చేతులు ఎత్తేసారు. అటు ఖరీఫ్ సాగుకు కరెంట్ రాక మోటార్లు పనిచేయక రైతాంగం దిక్కుతోచని స్థితి లో ఉన్నారు. కేవలం పల్లెల్లోనే కాదు పట్టణాలకు కూడా

# కారు గుర్తుకే ఓటేద్దాం
# తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
17 నవంబర్ 2023





# మీరు చేస్తున్న పనికి.. భగవంతుడు మిమ్మల్ని క్షమిస్తాడా?

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరికి వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్ట్రాంగ్ కౌంటరిచ్చారు. చంద్రబాబు విషయంలో మీరు చేస్తున్న పనికి భగవంతుడు మిమ్మల్ని క్షమిస్తాడా? అని ప్రశ్నించారు. మీ సామాజిక వర్గం ప్రయోజనాల కోసం ఎన్ని విన్యాసాలు చేస్తారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా..చెల్లెమ్మా పురందేశ్వరి! జిల్లాకు మీ నాన్న పేరు పెట్టిన జగన్ గారిని తిట్టడమే పనిగా పెట్టుకొని..మీ నాన్నను వెన్నుపోటు పొడిచిన మీ మరిదికి శిక్ష పడకుండా మీరు చేస్తున్న పనిని ఏమంటారో దయచేసి చెప్పగలరా? భగవంతుడు మిమ్మల్ని క్షమిస్తాడా?. ఇదే సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా టీడీపీ పోటీ చేయొద్దని సలహా ఇచ్చింది మీరేనంట కదా పురందేశ్వరి గారూ. మీ అందరి ఆస్తులు, నివాసాలు ఉన్న తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించుకుంటే మీరు అధికారంలో ఉన్నట్టే అని అనుకుంటున్నారట.

ఎన్ని విన్యాసాలు చేస్తారమ్మా! బిజెపి గురించి కాక సామాజికవర్గ ప్రయోజనాల కోసం ఆరాటపడుతున్నారు అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలి

● ఫిబ్రవరి నాటికి మరో 5 లక్షల ఇళ్లు ● గృహ నిర్మాణశాఖపై సమీక్షలో సీఎం జగన్ కీలక ఆదేశాలు ● 17న నూజివీడుకు సీఎం జగన్ ● గృహనిర్మాణశాఖపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీక్ష



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలని సీఎం ఆదేశించారు. ఇప్పటికే 7.43 లక్షల ఇళ్లను అక్కచెల్లెమ్మలకు అందించామన్న అధికారులు ఫిబ్రవరి నాటికి మరో 5 లక్షల ఇళ్లు పూర్తిచేసే దిశగా ముందుకు సాగుతున్నామని అధికారులు తెలిపారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని వెల్లడించారు. సీఎం జగన్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు. కరెంటు, తాగు నీరు ఉన్నాయా? లేవా? అన్న వాటిపై ఆడిట్ చేయించాలన్నారు. ఇప్పటి వరకూ తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలన్న సీఎం.. టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన అసోసియేషన్లు సమర్థవంతంగా పనిచేసేలా వారికి తగిన అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన ఆస్తిని ఎలా నిర్వహించుకోవాలన్న దానిపై వారికి అవగాహన ఇవ్వాలి అని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశానికి గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, సీఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ దీవాన్ మైదీన్, టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీ జీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

*17న నూజివీడుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి* : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 17న నూజివీడుకు వెళ్లనున్నారు.

అసైన్‌మెంట్‌భూములకు సంబంధించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో 2003కు ముందు అసైన్‌మెంట్ భూములకు హక్కు కల్పించడంతో పాటు కొత్త అసైన్‌మెంట్ భూములకు పట్టాల పంపిణీ జరగనుంది.

# ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

● విద్యార్థుల ఫీజులు రూ.1650 కోట్లు విడుదల చేయాండి ● కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థుల్ని ఇబ్బందులకి గురిచేస్తున్నాయి ● విద్యాసంవత్సరం పూర్తిచేసుకున్నవారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు ● కొత్తగా విద్యార్థి, తల్లి జాయింట్ అక్కౌంటు మెలికతో తీవ్ర ఇబ్బందులు ● ఫీజులు బకాయిలు పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు ● ముఖ్యమంత్రికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు తక్షణమే విడుదల చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. ***లేఖ సారాంశం ఇదీ :*** విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు పెండింగ్లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడంలేదు. చదువు పూర్తయిన విద్యార్థులకు మార్కులలిస్టులు, ఇతర సర్టిఫికెట్లు జారీని నిలిపేశాయి. పైచదువులు, ఉద్యోగ పరీక్షలు, ఇంటర్వ్యూలకి హాజరయ్యే విద్యార్థులు సర్టిఫికెట్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ మధ్యలో ఉన్న విద్యార్థులు పరీక్షలకి దూరం అవుతున్నారు. లక్షలాది మంది విద్యార్థుల ఆందోళనలు దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజులు విడుదల చేయాలి. 2020-21 బకాయి రూ.600 కోట్లను చెల్లించేది లేదని తేల్చేసిన మీ సర్కారు, 2022-23లో నాలుగో టెర్మ్ ఫీజులు రూ.600 కోట్లు చెల్లించాల్సి ఉంది.నాలుగేళ్లుగా పీజీ కోర్సుల బకాయిలు రూ.450 కోట్లు పెండింగ్లో ఉంది. టిడిపి ప్రభుత్వ హయాంలో పీజీ కోర్సులకి ఫీజులు చెల్లించగా, మీరు వచ్చాక నిలిపేశారు.

విద్యాదీవెన, వసతిదీవెన ద్వారా పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్న మీరు ఈ నాలుగున్నరేళ్లలో ఒక్క ఏడాదీ సకాలంలో విద్యార్థుల ఫీజురీయింబర్స్ మెంట్ చేయలేదు. ఫీజులు చెల్లించాలంటూ కాలేజీల నుంచి తీవ్రమైన ఒత్తిడితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. ఫీజులు కట్టలేదని కొన్ని కాలేజీలు పరీక్షలు నిర్వహించకుండా విద్యార్థులను ఇబ్బందులకి గురిచేస్తున్నాయి. కేంద్రం ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకి ఇస్తున్న 60 శాతం ఫీజు ఏ లెక్కలోనా చూపకుండా మీరే విద్యాదీవెన ఇస్తున్నట్టు చేస్తున్న ప్రచారం ప్రజల్ని మోసగించడమే. కొత్తగా విద్యా దీవెన డబ్బులను విద్యార్థి, వాళ్ల తల్లి జాయింట్ అక్కౌంటులో వేస్తామంటూ మెలిక పెట్టడం విద్యార్థుల్ని మరింత ఇబ్బందులు గురిచేసే ప్రహసనం. విద్యాదీవెన, వసతి దీవెన అంటూ పేర్లు పెట్టి, విపరీతంగా ప్రచారం చేసుకోవడం తప్పించి..జరిగిన మేలు శూన్యం. మొండివైఖరి, ప్రచారార్భాటాలు మాని అర్జంటుగా ఫీజు రీయింబర్స్మెంట్ పాత బకాయిలు, ప్రస్తుత విద్యాసంవత్సరం ఫీజులు చెల్లించాలని కోరుతున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు.

# చంద్రబాబు పెద్ద కట్టప్ప.. నాదెండ్ల మనోహర్ చిన్న కట్టప్ప



● చంద్రబాబు స్క్రిప్ట్‌ను మనోహర్ చదువుతున్నారన్న అమర్ నాథ్ ● ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపాటు ● పవన్‌కు మనోహర్ వెన్నుపోటు పొడుస్తున్నారని ఆరోపణ

విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రతిపక్ష పార్టీలపై మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను నాదెండ్ల భాస్కర్ చదువుతున్నారు. చంద్రబాబు పెద్ద కట్టప్ప అయితే, నాదెండ్ల భాస్కర్ చిన్న కట్టప్ప అని సెటైరికల్ కామెంట్స్ చేశారు. గుడివాడ అమర్నాథ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ పవన్‌తో పాటు, నాదెండ్ల మనోహర్ కూడా ప్రజలను తప్పు దోవపట్టిస్తున్నారు. ఎన్టీఆర్‌కు చంద్రబాబు వెన్నపోటు పొడిస్తే పవన్ కల్యాణ్‌కు మనోహర్ వెన్నుపోటు పొడుస్తున్నారు. చంద్రబాబు పెద్ద కట్టప్ప అయితే మనోహర్ చిన్న కట్టప్ప. టీడీపీ పాలనలో జీఎస్‌డీపీ 22వ స్థానంలో ఉంది. నేడు జీఎస్‌డీపీ ఒకటో స్థానంలో ఉంది. జీఎస్‌డీపీ అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చింది. తలసరి ఆదాయం టీడీపీ హయాంలో 174వ స్థానంలో ఉండగా నేడు తొమ్మిదో స్థానంలో ఉంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పరిశ్రమల ద్వారా లక్ష 30 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఎంఎస్‌ఎంఈ ద్వారా 13 లక్షల మందికి ఉపాధి కల్పించాం. టీడీపీ పాలనలో వ్యవసాయం రంగంలో 27 స్థానంలో ఉన్నాము. నేడు ఆరో స్థానంలో రాష్ట్రం ఉంది. పారిశ్రామిక అభివృద్ధిలో టీడీపీ హయాంలో 22వ స్థానంలో ఉంటే నేడు మూడో స్థానంలో ఉంది. గుజరాత్ తరువాత మన రాష్ట్రంలో పెట్టుబడులు అధికంగా వచ్చాయి. ఈజ్ ఆఫ్ డుయింగ్‌లో గత మూడేళ్ల నుంచి రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంఎస్‌ఎంఈకి పెద్ద పీట వేశారు. గత ప్రభుత్వం కన్నా ఎంఎస్‌ఎంఈ రంగంలో 650 శాతం అభివృద్ధి సాధించింది. మొన్న జరిగిన క్యాబినెట్ మీటింగులో 20 వేల కోట్ల పెట్టుబడులకు సీఎం జగన్ క్లియరెన్స్ ఇచ్చారు. ఉన్న ఆరు పోర్టులకు అదనంగా మరో నాలుగు పోర్టులు నిర్మిస్తున్నారు. 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నాం. పోర్ట్ ఆధారిత పరిశ్రమలు తీసుకువస్తున్నాము. మూడు ఇండస్ట్రియల్ కారిడార్లు మన రాష్ట్రంలో ఉన్నాయి. బల్క్ డ్రగ్ పార్క్‌ను నిర్మిస్తున్నామని కామెంట్స్ చేశారు.

## నవంబరు 23 నుంచి శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం



తిరుమల, సూర్య ప్రధాన ప్రతినిధి: హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా అలిపిరి లోని సప్త గోప్రదక్షిణ మందిరంలో నవంబరు 23వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం ప్రారంభమవుతుందని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతిలోని అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం వేదికను టీటీడీ ఈవో అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, సామాన్య భక్తులు హోమం, యాగం నిర్వహించడం చాలా ఖర్చుతో కూడుకునిందన్నారు. కావున భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అనునిత్యం ఈ హోమం నిర్వహించనున్నట్లు, త్వరలో శాశ్వత హోమ వేదికను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ విశేషహోమంలో పాల్గొనే గృహస్తులకు (ఇద్దరు) టికెట్ ధర రూ.1000గా నిర్ణయించామన్నారు. ప్రతి రోజు 50 టికెట్లు ఆన్లైన్లో, 50 టికెట్లు ఆఫ్లైన్లో, వర్చువల్ టికెట్లు ఎంత మందైన కోనుగోలు చేసి పాల్గొనవచ్చని ఈవో వివరించారు. ఈవో వెంట జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, డెప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవన విభాగం డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, డెప్యూటీ ఈవో శాంతి, తదితరులు పాల్గొన్నారు.


## నా సీటు జనసేనకు ఇచ్చినా అభ్యంతరం లేదు



నర్సీపట్నం... వైఎస్సార్‌సీపీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే టీడీపీ, జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించాయన్నారు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం ఉమ్మడి బాధ్యతగా భావించి రెండు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఓటరు జాబితాలపై దృష్టిసారించాలన్నారు. ఈ నెల 16వ రెండు పార్టీలకు చెందిన నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. పదిహేను రోజులకోసారి ప్రజా సమస్యలపై పోరాడేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు మావేనంటూ వైఎస్సార్‌సీపీ నేత చెబుతున్నారని.. రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిన వారికి అన్ని సీట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు.

వచ్చే ఎన్నికల్లో పోటీ, నర్సీపట్నం సీటుపై మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లిలో జరిగిన ఆ రెండు పార్టీల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాబోయేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని ధీమాను వ్యక్తం చేశారు. ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది ఇరు పార్టీల అధినేతలు నిర్ణయిస్తారన్నారు.. నర్సీపట్నం సీటు జనసేనకు ఇచ్చినా తనకు అభ్యంతరం లేదన్నారు. టీడీపీ, జనసేన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని.. జగన్‌ను ఇంటికి సాగనంపడమే ఏకైక ఏజెండాగా అందరూ పనిచేయాలని పిలువునిచ్చారు. సీఎం జగన్‌కు ఉపాధ్యాయులంటే పడకపోవడం వలన వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించారని ఆరోపించారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులను బీఎల్వోలుగా నియమించాలని డిమాండ్ చేశారు. సచివాలయాల్లో వెల్ఫేర్ చూస్తూ, బూత్ లెవెల్ ఆఫీసర్లుగా ఉన్న ఉద్యోగులను ఎన్నికల విధుల నుంచి తప్పించాలన్నారు. ఈ బీఎల్‌ఓలు ఓటర్లను ప్రలోభపెడుతున్నారని.. వీరిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. 80 సంవత్సరాలు దాటిన ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని.. ఒకే ఇంటిలో ఉంటున్న కుటుంబ సభ్యులందరికీ ఒక పోలింగ్ బూతులోనే ఓటు వేసే అవకాశం ఇవ్వాలన్నారు. స్వాతంత్రం వచ్చిన దగ్గర నుంచి ఉపాధ్యాయులు ఎన్నికలను నిర్వహిస్తున్నారన్నారు. సీఎం జగన్‌కు ఉపాధ్యాయులంటే పడకపోవడం వలన వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించారన్నారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులను బీఎల్వోలుగా నియమించాలన్నారు. ఈ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని నిరంకుశత్వంగా వ్యవహరిస్తూ టీడీపీ, జనసేన కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నదన్నారు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు. ఇరు పార్టీల కార్యకర్తలు సంఘటితంగా పోరాడాలన్నారు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తెలుగుదేశం-జనసేన పార్టీల సత్తా ఏమిటో చూపించాలన్నారు. రహదారుల దుస్థితిపై ఈ నెల 18న, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కోసం 19న ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. టీడీపీ, జనసేన పార్టీల మద్దతు దారులు, సానుభూతిపరుల పేర్లు ఓటరు జాబితాల్లో ఉన్నాయో లేవో నిశితంగా పరిశీలించాలన్నారు నేతలు. జాబితాల్లో పేర్లు లేకపోతే వెంటనే చేర్పించాలని కార్యకర్తలను కోరారు. గ్రోయిన్ల అభివృద్ధికి టీడీపీ హయాంలో రూ.12 కోట్లు మంజూరు చేయగా.. ప్రభుత్వం పనులు చేపట్టకుండా రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు.

## స్కిల్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కౌంటర్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. ఎన్నికలకు ముందు కావాలనే చంద్రబాబును అరెస్టు చేశారు. బెయిల్‌పై విచారణ జరుగుతున్న సందర్భంలో కేసు మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదు. ఈ కేసుకు సంబంధించి 2018 నుంచి విచారణ జరుగుతుంటే ఇప్పుడు ఇంత హడావుడిగా విచారణ చేయాల్సిన అవసరం ఏముంది. సీమెన్స్ ఫోరెన్సిక్ ఆడిట్ అంతా వెరిఫై చేయలేదని రాశారు. ఈ ఫోరెన్సిక్ రిపోర్టు చంద్రబాబును ఇరికించడం కోసమే తయారు చేశారు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేయలేదని ఫోరెన్సిక్ ఆడిట్ చేసిన వారే రిపోర్టులో చెప్పారని లూథ్రా వాదించారు.

## హిందూపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అనేక సమస్యలు



శ్రీసత్యసాయి జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ గురువారం హిందూపూర్ ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు లేవని రోగులు బాలకృష్ణకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలకృష్ణ ఆస్పత్రి సూపరింటెండెంట్ ను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందూపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని, వైద్య పరికరాలు లేవని, ఉన్న వాటిని వాడుకోలేదని విమర్శించారు. గతంలో తాను ఇచ్చిన వెంటిలేటర్లు నిరుపయోగంగా ఉన్నాయని, టీడీపీ హయాంలో ఆస్పత్రి శుభ్రంగా ఉండేదని, ఇప్పుడు అలా లేదని బాలకృష్ణ అన్నారు. కనీసం సీలింగ్ కూడా సరిగా లేదని, ఇవాళ ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామని ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యాలు అంటున్నాయన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ కింద ఇచ్చిన నిధులను కూడా వేరే స్కీమ్‌లకు డైవర్ట్ చేశారన్నారు. 460 కోట్ల రూపాయలను ఏపీ ప్రభుత్వం వేరే స్కీమ్‌లకు తరలించిందని, దానికి రాష్ట్ర ప్రభుత్వం ఫైన్ కూడా కట్టిందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాల కల్పనకు శాశ్వత పరిష్కారం ఇంకో 4 నెలల్లో వస్తుందని ఎమ్మెల్యే బాలకృష్ణ అన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో ముందడుగు



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సేవ్ డెమోక్రసీ పేరిట తెలుగు దేశం పార్టీ యువ నేత ఆడారి కిషోర్ కుమార్ కల్గిస్తున్న ఉద్యమ స్ఫూర్తిని మరింత వేగవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలువు నిచ్చారు. గురువారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆడారి కిషోర్ కుమార్ చేపట్టిన ఉద్యమం ద్వారా ఎందరో యువ నాయకులు, కార్యకర్తలు స్ఫూర్తి పొందుతున్నారన్నారు. గ్రామ స్థాయి లో యువత మంచి అవగాహనతో ఉన్నారని, వారికి ఒక మార్గ నిర్దేశం అవసరం అన్నారు. కిషోర్ సామాన్య కార్యకర్తగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఎన్నో సాహసోపేత ఉద్యమాలు చేశారన్నారు. రానున్న కాలంలో టీడీపీ క్యాడర్ మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఆడారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఆడారి కిషోర్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యం కల్గించేందుకు మిషన్ కర్షక దేవో భవ ప్రాజెక్ట్ ద్వారా రైతులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను సమాజానికి వివరిస్తున్నామని తెలిపారు. రైతుల పట్ల సమాజం భాధ్యతను గుర్తు చేస్తున్నామన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై వినూత్నంగా విమానయానంలో నిరసన తెలిపామని కిషోర్ పేర్కొన్నారు. సేవ్ డెమోక్రసీ పేరిట అన్ని జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తూ, అన్ని పార్టీల వారిని, విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నా నన్నారు. త్వరలో నర్సీపట్నంలో సేవ్ డెమోక్రసీ పేరిట డెమోక్రసీ ఇన్ డేంజర్ రౌండ్ టేబుల్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా డెమోక్రసీ ఇన్ డేంజర్ పేరిట రూపొందించిన గోడ పత్రాన్ని అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, ఆలూరి రాజేష్, తెలుగు యువత రాష్ట్ర అదికార ప్రతినిది బందారు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు చేస్తున్నా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్రం పెద్ద ఎత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాయం చేస్తోందని, సీఎం జగన్ అప్పులు చేస్తున్నా రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగడంలేదని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి తీవ్ర స్థాయిలో విమర్శించారు. గురువారం ఆమె గుంటూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్జీ రంగా వర్సిటీ లో పనులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వర్సిటీ భవనాలకు, పరిశోధనలకు కేంద్రం నిధులు ఇచ్చిందని, అయినా ఎన్జీ రంగా వర్సిటీలో ఆశించిన స్థాయిలో పనులు జరగటం లేదన్నారు. ఎయిమ్స్‌కు కనీసం నీటి వసతి కూడా కల్పించలేదని, యడ్లపాడు స్పైస్ పార్కు అభివృద్ధి ఆగిపోయిందని పురందేశ్వరి విమర్శించారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో సాయం చేస్తోందని, అయినప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరగడం లేదని విమర్శించారు.

## అధికార పార్టీ నేతల అవినీతికి అడ్డాగా టీటీడీ



మంగళగిరి, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల తిరుపతి దేవస్థానం అధికార పార్టీ నేతల అవినీతికి అడ్డాగా మారిందని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణా రెడ్డి ధ్వజమెత్తారు. భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యాక దేవస్థానం డబ్బుల్ని తన కుమారుడు అభినయ్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. తిరుపతి పరిధిలో ఏ పనికైనా 10 శాతం లంచం తీసుకుంటున్న భూమన కరుణాకరరెడ్డిని ఇప్పటికే 10 శాతం కరుణాకరరెడ్డిగా పిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. టీటీడీ ఉద్యోగులకు కేటాయించిన స్థలాల చుట్టూ అభినయ్‌రెడ్డి 5.45 ఎకరాలు ఎలా కొనుగోలు చేశారో సమాధానం చెప్పాలని ఆనం డిమాండ్ చేశారు. తిరుమల శ్రీవారి సొమ్ము తిన్న ప్రతి రూపాయినీ తెలుగుదేశం అధికారంలోకి రాగానే కక్కిస్తామని ఆనం హెచ్చరించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో సజ్జల ఎలాగో టీటీడీ లో ధర్మారెడ్డి వ్యవహారం అలాగే ఉందని విమర్శించారు. ధర్మారెడ్డి అవినీతిపై 14 సెక్షన్ల కింద ఢిల్లీలో గతంలో క్రిమినల్ కేసు నమోదైందన్నారు. ఆ కేసుని దాచిపెట్టి ఆయన టీటీడీ ఈవో అయ్యారని, అదే అవినీతి ఇప్పుడు టీటీడీలో చేయరనే నమ్మకమేంటని నిలదీశారు. క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తికి టీటీడీలో కీలక పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. టీటీడీని అడ్డుపెట్టుకుని ఢిల్లీలో ధర్మారెడ్డి లాబీయింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో నమోదైన కేసుపై తీర్పు వచ్చే వరకు ధర్మారెడ్డిని టీటీడీ బాధ్యతల నుంచి తప్పించాలని ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 17 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 26

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల తదియ మ.12.54, మూల తె.3.37 వర్జ్యం. ఉ.11.59 నుంచి 1.33 వరకు తిరిగి తె.2.04 నుంచి 3.37 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం ఉ.9.52 నుంచి 10.37 వరకు తిరిగి మ.2.21 నుంచి 3.06 వరకు

## మధ్యప్రదేశ్ ఎన్నికలకు

# సర్వం సిద్ధం



6 లో

- నేడు పోలింగ్ ● సభలు, ర్యాలీలతో హోరెత్తిన మధ్య ప్రదేశ్
- 634 ర్యాలీలతో బీజేపీ టాప్ ● కాంగ్రెస్ ర్యాలీలు 350
- ఛత్తీస్‌గఢ్‌లో నేడు రెండో విడత పోలింగ్



మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఛత్తీస్‌గఢ్‌లో రెండవ, చివరి విడత పోలింగ్ శుక్రవారం జరగనున్నది. రెండు రాష్ట్రాల్లో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. కాగా, మధ్య ప్రదేశ్‌లో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పదుల సంఖ్యలో ర్యాలీలు, సభలు నిర్వహించాయి. పార్టీల అగ్ర నేతలు వాటిలో పాల్గొని విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. మధ్య ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇప్పటివరకు అత్యధికంగా 634 ర్యాలీలు తీసింది.



7 లో

## ధరణి పోర్టల్ వెనుక

# మూడేళ్ల కష్టం

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శని తగులుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. భూ వివాదాలు వుండకూడదని 3 ఏళ్లు కష్టపడి ధరణి తీసుకొచ్చామన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారని, ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా, ధాన్యం డబ్బులు ఎలా వస్తాయని కేసీఆర్ నిలదీశారు.

### బంగాళాఖాతంలో వేస్తారంట : కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ ఆగ్రహం

- కాంగ్రెస్ కథ కంచికే ● ఆ పార్టీ హామీలన్నీ కట్టుకథలే ● మళ్లీ బిఆర్ఎస్‌దే విజయం ● సత్తా చాటుతాం - బుద్ధి చెబుతాం ● ఓటరులారా జరభద్రం ● ధరణిపై కాంగ్రెస్ వైఖరి శుద్ధ అబద్ధం ● ఆ పథకంపై మూడేళ్ల కృషి ఉంది ● రైతుబంధు సృష్టికర్తను నేనే ● నీళ్లు, నిధులు, నియామకాలపై దృష్టి పెట్టాం ● కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు ● మన సమాజాన్ని ఏడిపించినోళ్లు మంచి చేస్తారంటే నమ్మం ● బట్టేబాజ్ మాటలతో తస్మాత్ జాగ్రత్త ● 400 మంది ఉద్యమకారులను కాల్చి చంపింది కాంగ్రెస్‌వాల్లు కాదా? ● ప్రజా ఆశీర్వాద సభలలో సీఎం కేసీఆర్

## ఆసుపత్రిలో ఆయుధాలు

- ఇజ్రాయెల్ అనుమానాలు నిజమే ● ఆసుపత్రిని ఆయుధాల డెన్‌గా మార్చేసిన హమాస్ ఉగ్రవాదులు ● ఒళ్లు గగుర్పొడిచే వీడియో ● హమాస్ ఆయుధాగారంగా గాజాలోని అల్‌షిపా ఆసుపత్రి ● ఎమ్మారై భవనంలో కుప్పలు తెప్పలుగా ఆయుధాలు ● ఔషధాలు, ఆయుధాలు ఒక చోటే

6 లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



7 లో

## పని చేసే ప్రభుత్వాన్ని

# గెలిపించండి

### అల్లాపూర్ నుండి బాలానగర్ మీదుగా కుత్బుల్లాపూర్ వరకు కొనసాగిన రోడ్ షో

- అక్కడక్కడ బహిరంగ సభలు ● కరెంట్ కావాలా...? కాంగ్రెస్ కావాలా రైతులు ఆలోచించాలి ● బీఆర్ఎస్‌పార్టీలో చేరికలు ● భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు ● తొమ్మిదిన్నర ఏళ్లు అధికారం ఇస్తే ఆరున్నర యేళ్ళే పని చేశాం ● కమ్మ కాపు క్షత్రియ భవనాలకు మాధవరం కృష్ణారావు ప్రోత్సాహంతోనే స్థలాల కేటాయించాం ● హైదరాబాద్ వాసులు పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించాలి: కేటీఆర్ ● టిఆర్ఎస్‌లో చేరిన గొట్టిముక్కల పద్మారావు, సినీ డైరెక్టర్ సృజనా రావు

## అంతా ఇంతే!




దీంతో పాటు సీఎం అభ్యర్థి పేరు కూడా ప్రకటిస్తే బాగుండు

## తెలంగాణను ఆగం చేసిన వాళ్లను

# తరిమికొట్టాలి

- చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి ● మేడ్చల్‌కు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎందుకు రాలేదు ● మల్లారెడ్డిది ఆర్భాటం ఎక్కువ అభివృద్ధి తక్కువ ● జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం ● దొరల పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదు ● కాంగ్రెస్‌తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం ● టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



7 లో

చెరువుల పక్కన భూములు కొని చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని జవహర్ నగర్ లో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రసంగించారు. పేదలపై ప్రతాపం చూపే అధికారులు.. చెరువులను మింగిన మల్లారెడ్డిపై చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నించారు.కేసీఆర్, మల్లారెడ్డి తొడుదొంగల్లా దోచుకుంటున్నారు అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. టికెట్లు అమ్ముకున్న మల్లారెడ్డికి కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడు. కేసీఆర్ ఎన్ని వందల కోట్లకు టికెట్ అమ్ముకున్నారని విమర్శించారు. మేడ్చల్ కు ఐటీ కంపెనీలు తెస్తామన్న హామీని తుంగలో తొక్కారు అని ఆరోపించారు.

## గజ్వేల్‌లో ఇచ్చే తీర్పు తెలంగాణ ఆత్మగౌరవం పెరిగేలా ఉండాలి

- నా దగ్గర ధైర్యలక్ష్మి మాత్రమే ఉంది ● ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి లేదు ● బంగారు తెలంగాణలో ఏ కుటుంబం బాగుపడింది, కేసీఆర్ కుటుంబంతప్ప ● బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్



7 లో

# ఆంటీ-మైక్రోబియల్ నిరోధకతకు అడ్డుకట్ట..!

ముఖ్యమైన 10 ప్రపంచ ప్రజారోగ్య సమస్యల్లో ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్, ఏయంఆర్ (ఆంటీ-మైక్రోబియల్ ఔషధాల పట్ల నిరోధకత)ను ఒకటిగా గుర్తించిన ఐరాస ప్రతి ఏట 18-24 నవంబర్ల మధ్య ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారంగా 2020 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. ఆంటీ-మైక్రోబియల్ నిరోధక శక్తి సమస్య కోవిడ్-19 విపత్తు కాలంలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు (పారసైట్స్) లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక రోగాలను నయం చేసే ఔషధాలను ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ అంటాం. కాలానుగుణంగా సూక్ష్మజీవులలో వచ్చే మార్పులతో ఆంటీ-మైక్రోబియల్ ఔషధాల పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను ప్రదర్శిస్తూ, ఆ డ్రగ్స్కు లొంగకుండా మొండికేయడంతో అంటువ్యాధుల తీవ్రత పెరిగి ప్రాణాంతక స్థాయికి చేరడంతో పాటు నిశ్శబ్ద విపత్తుగా ఏడాదికి 70 లక్షల మరణాలు నమోదవుతున్నాయి. 2050 వరకు 10 మిలియన్ల మరణాలు కూడా సంభవించే ప్రమాదం, ముఖ్యంగా వీటిలో 90 శాతం ఆసియా/ఆఫ్రికా దేశాల్లో, ఎదురు కావచ్చని వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు.

ఆంటీ-మైక్రోబియల్ నిరోధకత పెరగడానికి కారణాలుగా ఔషధాలను మితిమీరిన మోతాదుల్లో వాడడం, దుర్వినియోగం చేయడం, సురక్షిత నీరు అందక పోవడం, పారిశుధ్యం సమస్యలు, వ్యక్తిగత అపరిశుభ్రత లాంటి అవలక్షణాలు, జంతువులు (పశువులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, చేపలు, పందులు, రెయ్యలు, పక్షులు, పంటలు, ఆక్వాకల్చర్ లాంటివి ముఖ్యమైనవి. 2000 నుంచి 2015 మధ్య కాలంలో ఆంటీబయాటిక్స్ వాడకం 65 శాతం పెరగడం నమోదైందని, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అలాగే 2017-2030 మధ్య జంతువులకు వాడే ఆంటీబయాటిక్స్ కూడా 12 శాతం పెరగవచ్చనే అశుభ వార్తలు వింటున్నాం.

ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం-2023 నినాదంగా ఐక్యతతో ఏయంఆర్ను నిరోధిద్దాం(ప్రివెంటింగ్ ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ టుగెదర్) అనబడే అంశాన్ని తీసుకుంటూనే, గో బ్లూ అనే ప్రచారాంశంతో అవగాహనలు నిర్వహించుట జరుగుతున్నది. ఈ ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ పట్ల అవగాహన నిమిత్తం పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, పని స్థలాలు, స్వచ్ఛంధ సంస్థలు, వైద్య నిపుణులు, వెటర్నరీ వైద్యులు, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజన్స్, వయోజనులు, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుంది. కోవిడ్-19 వ్యాధిగ్రస్థుల్లో 7 శాతం మందికి బ్యాక్టీరియా సాంక్రమిక వ్యాధులు కలుగగా, 72 శాతం మంది రోగులకు అనవసరంగా ఆంటీ-బయాటిక్స్ ఔషధాలు ఇవ్వడం జరిగిందని, ఇలాంటి వ్యక్తులకు భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితులు రావచ్చని హెచ్చరిస్తున్నారు. గత 80 ఏండ్లుగా అత్యంత ప్రభావితంగా వాడబడుతూ చికిత్సలో ఉపయోగపడిన ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలు నేడు నిరోధకతను ఎదురుకొంటూ పని చేయకుండా పోవడం సర్వసాధారణం అవుతున్నది. సాధారణ అంటువ్యాధులలను కూడా నయం చేయలేని దుస్థితి ఎదురవుతున్నది. శస్త్ర చికిత్సలు ప్రమాదకర స్థాయికి చేరడం, ఆంటీ-బ్యాక్టీరియల్ డ్రగ్స్, ఆంటీబయాటిక్స్ పని చేయకపోవడం రాబోయే సంక్షోభానికి సంకేతంగా జాగ్రత్త పడాలి.

సూక్ష్మజీవులతో సంక్రమించే వ్యాధులను అదుపు చేయగల ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ గత శతాబ్దం నుంచి మన అంటు వ్యాధులను అదుపు చేయగలిగాయి. నేడు కాలక్రమంలో సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఔషధాలు పని చేయకుండా నిర్వీర్యం కావడం విచారకరం. ఆంటీబయాటిక్స్, ఆంటీవైరల్, ఆంటీబ్యాక్టీరియల్, ఆంటీఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాల పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకున్నవుడు వ్యాధులను అదుపు చేయడం వైద్య నిపుణలకు కష్టం అవుతున్నది. ఇలాంటి ఆంటీమైక్రోబియల్ మందులు పని చేయని యెడల రోగులు/జంతువులు/పంటలకు తగు చికిత్స లేదా మార్గం అందక ప్రాణాలు/నష్టాలు కూడా ఎదుర్కోవలసిన దుస్థితి చూస్తున్నాం. వైద్యుల సలహాలు లేకుండా ఆంటీబయాటిక్స్ లాంటి ఔషధాలను వాడరాదని తెలుసుకోవాలి. ఆంటీబయాటిక్ ఔషధాల నిరోధకతను నియంత్రించడానికి చేతులను శుభ్ర పరుచుకోవడం, వ్యక్తిగత శుభ్రతను పాటించడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం, తగు టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్థులను తాకకపోవడం, సురక్షిత లైగింక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ఆంటీమైక్రోబియల్ ఔషధాల పట్ల నిరోధకత వల్ల ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడిపరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టీకల్చర్, పండ్ల తోటలు పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినడం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నవి.

విచక్షణారహితంగా ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, అధిక మోతాదులో వాడడం, వైద్యుల సూచనలు లేకుండా వాడడం లాంటి అజాగ్రత్తలతో ఔషధ నిరోధకతను కట్టడి చేయలేమని తెలుసుకోవాలి. రాబోయే రోజుల్లో ఆంటీమైక్రోబియల్ నిరోధకతను అదుపు చేస్తూ మానవాళి, జంతు, పంటల ఆరోగ్యాలకు పట్టం కట్టేందుకు నడుం బిగిద్దాం. చేతులు కాలకముందే ఆకులు సుందర చేసుకుందాం.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఓటర్ల ప్రాణాలు తీసేలా నకిలీ మద్యం పంపకాలు

- పేదల బలహీనతలను సొమ్ము చేసుకుంటున్న అభ్యర్థులు
- నగదుతో పాటు బాటిల్ ఇస్తామంటూ ప్రచారాలు
- ఆశలు చూపి సభలకు రావాలంటూ ఓటర్లకు విన్నపాలు
- నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలకు చెలగాటం
- ఇప్పటికే పోలీసుల దాడులలో కోట్లాది రూపాయల మద్యం స్వాధీనం

విద్య వెంకట్,
తెలంగాణ బ్యూరో 9391618181

తెలంగాణలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఓటర్ మహాశయులను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీలన్నీ ప్రయత్నాలు మొదలుపెట్టాయి. హామీలు, డిక్లరేషన్లు ప్రకటిస్తూ ఓటు బ్యాంకును సొంతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఓట్లను కొనుగోలు చేసే ప్రక్రియ మొదలైంది. డబ్బు, మద్యం పంచుతూ ఓటర్లను తమవైపుకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో నకిలీ మద్యం కలవర పెడుతుంది. తక్కువ ధరకే వస్తుండటంతో కొనుగోలు చేసి.. ప్రచారంలో పాల్గొనే జనాలు, ఓటర్లకు అంటగడుతున్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లను మభ్య పెట్టేందుకు డబ్బు, మద్యాన్ని ఎరగా వాడుతున్నారు కొందరు అభ్యర్థులు. దీంతో ఎన్నికలు కోడ్ అమలైనప్పటినుంచి పోలీసులు నాకబంది నిర్వహించి ఇప్పటివరకు కోట్ల రూపాయల డబ్బుతో పాటు కోట్ల విలువైన పద్యాన్ని కూడా సీజ్ చేశారు. ఓటర్లైను మభ్యపెట్టడం అటుంచితే నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలకు చెలగాటం అని హెచ్చరిస్తున్నారు డాక్టర్లు. క్యాంపెయినింగ్ లో పాల్గొనేవారికి చాలామంది బీరు, బిర్యానీ ఆశతో వస్తుంటారు. అయితే వారికి ఇస్తున్నవి అసలైనవా, నకిలీవా అనేది తెలియదు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే చాలామంది లీడర్లు వైన్స్ తో డీల్ కుదుర్చుకుని.. చెక్ లు పంపిణీ చేశారు. టైంకి అందించాలని మాట్లాడుకున్నారు. దీంతో నిర్వాహకులు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని విక్రయదారులు.. నకిలీ లిక్కర్ ను మార్కెట్ లోకి విచ్చలవిడిగా తీసుకొస్తున్నారు. ఈ లెక్కన మార్కెట్ లో 30 శాతం నకిలీ లిక్కర్ ఉన్నట్లు తెలుస్తుంది.

మరో 15 రోజుల్లో పోలింగ్ ఉండటంతో అన్ని పార్టీలు ఎన్నికలకు సమాయత్తమయ్యాయి. ప్రచారాన్ని ఉధృఎతం చేశాయి. నియోజకవర్గాల్లో తిరుగుతూ ప్రజల్ని ఓట్లు అడుగుతున్నారు. కార్నర్ మీటింగ్లు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అయితే వీటికి జనసమీకరణ చేయడంతో పాటు రోజువారీగా కార్యకర్తలను తమ వెంట తిప్పుకుంటున్నారు. అడ్డా కూలీలు, సీజన్ పని లేకుండా ఉన్నవాళ్లు రోజూవారీ కూలీలుగా క్యాంపెయిన్కు వెళ్తున్నారు. వీరికి బిర్యానీ ప్యాకెట్లతోపాటు లిక్కర్ను లీడర్లు సమకూరుస్తున్నారు. అయితే ఇదే అదనుగా ఎన్నికల వేళ నకిలీ మద్యం కలవరపెడుతుంది. ఎన్నికల ప్రచారంలోనే పాల్గొనేవాళ్లకు, ఓటర్లకు గుట్టుచప్పుడు కాకుండా ఈ నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. పేదలు, మధ్యతరగతి వాళ్లు తాగే రూ.వెయ్యి లోపు ధర ఉన్న మద్యం బ్రాండ్లను ఎక్కువగా కల్తీ చేస్తున్నట్లు తెలిసింది. వాటిని పలు రకాల బ్రాండ్లతో కలిపి అమ్ముతున్నారు. తక్కువ ధరకే వస్తుండటంతో పార్టీలు, అభ్యర్థులు ప్రజల ప్రాణాల గురించి ఆలోచించకుండా ముఠాల నుంచి కొనుగోలు చేస్తున్నారు. తాము తయారు చేసిన నకిలీ మద్యాన్ని చోటా మోటా లీడర్ల ద్వారా ఓటర్లకు, కార్యకర్తలకు పంచుతున్నారు. సీసాల్లో సగం వరకు ఒరిజనల్ లిక్కర్ ఖాళీ చేసి.. ఇంకో సగంలో లిక్కర్ కలర్ వచ్చేలా వివిధ రకాల కెమికల్స్ను కలిపి అమ్ముతున్నారు. రెక్టిఫైడ్ స్పిరిట్తో కూడా నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు తెలిసింది. వివిధ బ్రాండ్లకు చెందిన మూతలు, లేబుళ్లను కొనుగోలు చేసి, పాత సీసాల్లో రెక్టిఫైడ్ స్పిరిట్ను నింపి, వాటిలో మద్యం రంగు వచ్చే విధంగా క్యారామాల్ లిక్విడ్ను కలిపి ప్యాక్ చేసి విక్రయిస్తున్నారు. లీడర్లు వీటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఓటర్లకు, కార్యకర్తలకు పంచుతున్నారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలోనూ ఈ నకిలీ మద్యం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఎన్నికల తర్వాత భారీ ఎత్తున నకిలీ మద్యం పట్టుబడింది. ఫ్రీగా వస్తుంది కదా అని ఇలాంటి లిక్కర్ తాగితే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.

మునుగోడు బైపోల్ టైంలో కూడా నకిలీ మద్యం ఏరులై పారిందని కొందరు అధికార పార్టీ లీడర్లే వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క కూడా నకిలీ మద్యంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నకిలీ మద్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా ప్రజలకు పంచుతున్నారని చెప్పారు. ఇందులో ప్రధానంగా పేదలు, మధ్యతరగతి వాళ్లు తాగే రూ.వెయ్యి లోపు బ్రాండ్లనే అక్రమార్కులు ఎక్కువగా టార్గెట్ చేశారు. వాటి లేబుల్స్ ముందుగానే తయారుచేయించి.. నకిలీ బాటిల్స్ కు అతికిస్తున్నారు. కాగా తనిఖీల్లో భాగంగా ఈసీ ఇప్పటివరకు లక్షా 10 వేల లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసింది. అందులో 30 శాతం నకిలీ బ్రాండ్లే ఉన్నాయి. గోదావరిఖని, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో నకిలీ మద్యం తయారు అవుతున్నట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. అలా తయారుచేసిన మద్యాన్ని



ఎక్కువ శాతం గ్రామాలకే తరలిస్తున్నారు. దీంతో ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఉంది. నకిలీ మద్యంపై ఈసీ, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

అక్రమంగా తరలించే.. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యాన్ని ఈజీగా గుర్తించేందుకు తెలంగాణ పోలీసులు ఒక యాప్ని వాడుతున్నారు. దీంతో వారి పని ఈజీ అయ్యింది. మద్యం బాటిల్ని స్కాన్ చేస్తే ఎప్పుడు.. ఎక్కడ తయారయ్యింది.. ఎక్కడికి రవాణా చేయబడింది.. సదరు మద్యం షాపులో దాన్ని విక్రయించేందుకు అనుమతి ఉందా..? లేదా ఇలా పూర్తి వివరాలు తెలుస్తాయి. గూగుల్ ప్లే స్టోర్లో ఆ యాప్ అందుబాటులో ఉంటుంది. అయితే ఈ యాప్ పోలిసుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చింది కాదు. సాధారణ ప్రజలు సైతం కొనే మద్యం బాటిల్ పూర్తి సమాచారం కోసం ఈ యాప్ ఉపయోగపడుతుంది. నకిలీ మద్యాన్ని ఈ వేరిట్ యాప్ ద్వారా గుర్తించవచ్చు. ఎన్నికలు ఉన్నందున ఓటర్లకు పంపిణి చేయడానికి ఎవరైనా పెద్ద మొత్తంలో మద్యం నిల్వలు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు పోలీసులు. వినియోగదారులకు నకిలీ మద్యం విక్రయించే అవకాశాలు కూడా ఉన్నాయని, ప్రతి మద్యం షాపులో అమ్మేది నిజమైనదా? నకిలీదా? అని తెలుసుకునేందుకు వేరిట్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఈ వేరిట్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని బాటిల్పై ఉన్న గుర్తును స్కాన్ చేస్తే ఆ మద్యం సీసా ఎక్కడ తయారైంది ఏ షాపులో అమ్మబడుతున్నది అన్ని వివరాలు వస్తాయని తెలిపారు. దాన్ని బట్టి నకిలీదా? నిజమైనదా తెలుసుకోవచ్చన్నారు.

ఇప్పటికీ ఈ యాప్ ద్వారా వందల కోట్ల విలువైన అక్రమ మద్యాన్ని సీజ్ చేశారు పోలీసులు. పోలీసులే కాదు ఇకనుంచి మీరు కూడా మద్యం కూడా ఒరిజినలా.. లేదా కల్తీ మద్యామా అనేది ఈజీగా తెలుసుకోవచ్చు.

# కులవైవిధ్య దిశగా తెలంగాణ అడుగులు

- రాష్ట్ర పోలీసు శాఖలో 50 శాతం ఓబిసిలు
- న్యాయవ్యవస్థ లోనూ 45% అత్యధిక వాటా
- ఉత్తమ 10 రాష్ట్రాలలో తెలంగాణకు3వ స్థానం
- ఎక్కువ ఖాళీలు జనరల్ వర్గానికి చెందినవే.

- బి . రవికుమార్
విశాఖపట్నం

దేశములో న్యాయవ్యవస్థ సామర్థ్యముపై భారతదేశవు ఏకైక రాష్ట్రల ర్యాంకింగ్ అయిన 2022 ఇండియా జస్టిస్ రిపోర్ట్ (ఐజేఆర్), ఈ సంవత్సరం విడుదల చేయబడింది. ఈ నివేదిక ప్రకారము దేశములో న్యాయవ్యవస్థ సామర్థ్యములో ఉత్తమ 10 రాష్ట్రాలలో తెలంగాణ 3వ స్థానములో నిలిచింది. 2018 మరియు 2021 మధ్య గుర్తించదగిన పురోగతులు ఉన్నప్పటికీ, పోలీసు విభాగములో కొనసాగుతున్న ఖాళీలు మరియు తక్కువ లింగ వైవిధ్యాలు సమర్థవంతంగా న్యాయాన్ని అందించుటకు సమస్యలుగా ఆవిర్భవించాయి. తెలంగాణ పోలీసు ఖాళీల రేటులో ఆశాజనకమైన తగ్గుదల రికార్డ్ చేసింది, మంజూరు అయిన పోలీసు బలము కొద్దిగా పెరిగింది

పోలీసు విభాగములో ఖాళీలను తగ్గించిన కొన్ని రాష్ట్రాల మధ్య ఒక స్థానాన్ని సురక్షితం చేస్తూ, ప్రభుత్వము పోలీసు విభాగములో తన మొతం ఖాళీల రేటును 2018లో 35% నుండి 2021 లో 24% కు తగ్గించింది. 2021లో, అన్ని భారతీయ రాష్ట్రాలలో తెలంగాణ అతితక్కువ అధికారుల ఖాళీలను (6%) రికార్డ్ చేసింది, ఇది 2018లోని 20% కంటే తక్కువ. కానిస్టేబుల్స్ లో, ఖాళీల రేటు 2018లో 37% నుండి 27% కు వచ్చింది. కుల వర్గాలలో, ఎస్సిలు 2015 నుండి 2021 మధ్య అత్యధిక ఖాళీలను నమోదు చేశాయి. ఇది 2021 లో 26% నుండి 18% కి పడిపోయింది. ఇదే సమయములో జనరల్ వర్గాలలో ఖాళీలు 68% నుండి 65% కు కొద్దిగా తగ్గాయి.

మరిన్ని అవకాశాలను సృఎష్టిస్తూ, ప్రభుత్వము పోలీసు బలగాన్ని నామమాత్రంగా పెంచింది, 2018 లో 81,380 నుండి 2021 లో 82,347కు. అయితే, ఇంకా పోలీసు దళములో 19,000 ఖాళీలు ఉన్నాయి. ఇందులో ఎక్కువగా జనరల్ వర్గానికి చెందినవే. పెరుగుదలలో కుల వైవిధ్యం, కాని రాష్ట్ర పోలీసుకు లింగ సమానత్వం ఇంకా ఒక సవాలుగానే నిలిచిందిపోలీసు విభాగములోని జనరల్ వర్గములోని మొత్తం వాటా 2018లోని 32% నుండి 2021లోని 23% తగ్గగా, ఓబిసీలు మరియు ఎస్టీల ప్రాతినిధ్యములో గణనీయమైన పురోగతి ఉంది. 2015 మరియు 2021 రెండు సంవత్సరాలలో ఓబిసీలు మరియు ఎస్టిలు తమ రిజర్వేషన్ కోటాలను నెరవేర్చాయి 2021లో వరుసగా 30% మరియు 38% తో తమ మంజూరు అయిన కోటాలను అధిగమించాయి. ప్రస్తుతం, ఓబిసీలు రాష్ట్ర పోలీసు విభాగములో 50% వరకు అత్యధిక వాటా కలిగి ఉన్నాయి. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సి) మరియు షెడ్యూల్డ్ తెగల (ఎస్టి) వాటాలు స్తబ్దుగా ఉండిపోయాయి. అయితే, 33% రిజర్వేషన్ ఉన్నప్పటికీ, మహిళలు మొత్తం పోలీసు బలములో కేవలం 8% మాత్రమే ఉన్నారు. ఈ రిజర్వేషన్ టార్గెట్ ను పూర్తి చేయుటకు, తెలంగాణ పోలీసు ఇంకా 21,876 మహిళలను నియమించవలసి ఉంటుంది.హెచ్సి ఖాళీలు సగానికి తగ్గించబడ్డాయి, రిజర్వ వర్గాలు మరియు మహిళల ప్రాతినిధ్యం వృఎద్ధి చెందాయి

సబార్డినేట్ 2018 మరియు 2022 మధ్య న్యాయస్థానాలలో ఖాళీలు 16% నుండి 20% కొద్దిగా పెరుగగా, ఉన్నత న్యాయస్థానములో ఖాళీలు 46% నుండి 21% కి సగం అయ్యాయి. సబార్డినేట్ న్యాయస్థానాలలో మొత్తం 101 ఖాళీలలో, సగం కంటే ఎక్కువ జనరల్ వర్గానికి చెందినవే. రిజర్వ వర్గాలలో,



ఓబిసీలు మరియు ఎస్టీలు తమ మంజూరు కోటాలను పూర్తిచేశాయి, ఇందులో ప్రభుత్వ న్యాయవ్యవస్థ (45%) లో ఓబిసీలు అత్యధిక వాటా కలిగి ఉన్నాయి. రెండు న్యాయస్థానాలలో మహిళల ప్రాతినిధ్యము కూడా గణనీయమైన పురోగతి చూపింది. ప్రస్తుతం, 2018లో రెండు కోర్టులలో 46% మరియు 7% మాత్రమే ఉండగా, దానితో పోలిస్తే మహిళలు సబార్డినేట్ న్యాయస్థానాలలో 53% వాటా మరియు ఉన్నత న్యాయస్థానములో 27% వాటా కలిగి ఉన్నారు.

తాజా సమాచారము ప్రకారము, తెలంగాణాలోని పోలీసు, జైళ్ళు మరియు న్యాయవ్యవస్థలలో మొత్తం ఖాళీలు 20,759 ఉన్నాయి.ఎంఎస్. మాజా దారువాలా, చీఫ్ ఎడిటర్, ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2022, ఇలా అన్నారు, శక్తివంతమైన న్యాయ సంస్థలను మరియు 2030 నాటికి అందరికి అందుబాటులో న్యాయాన్ని నిర్ధారించే మా విశ్వవ్యాప్త నిబద్ధతను నెరవేర్చుకొనుటకు మేము ప్రయత్నాలు చేస్తుండగా, ఇండియా జస్టిస్ రిపోర్ట్ను ప్రస్తుత న్యాయవ్యవస్థలో, ముఖ్యంగా పోలీసు మరియు న్యాయవ్యవస్థలలో, లోపాలను పరిష్కరించుటకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది. కొనసాగుతున్న సవాళ్ళలో అంతర్దృఎష్టితో కూడిన డైలాగ్ని ప్రేరేపించడం ద్వారా, ఈ అంతర్దృఎష్టులు తక్షణ మరియు పునాది సంస్కరణలు రెండి కొరకు ఉన్న అవసరాన్ని పునరుద్ఘాటిస్తాయి, ఇవి చివరికి న్యాయమైన మరియు సమానమైన సమాజానికి మార్గాన్ని సుగమం చేస్తాయి.

# జాతీయ పార్టీలకు ఝులక్

- ఎన్నికలయ్యాక కెసిఆర్ చలో హస్తిన
- మళ్లీ భారత టూర్ కు సన్నద్ధత
- కేంద్రం లో చక్రం తిప్పుతామని సంకేతాలు
- ఇండియా కూటమి లోని లుకలుకలను పాజిటివ్ గా మలచుకోవాలని కసరత్తు
- నూతన సంవత్సర నుంచి భారత రాజకీయాలపై ఇక కేసీఆర్ ముద్ర

వి. వీరాంజనేయులు
సూర్య బ్యూరో , 9392234163

భారత రాజకీయాలలో చక్రం తిప్పే దిశగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు భారత రాష్ట్ర సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరోసారి ప్రారంభించినట్లు తాజా పరిణామాలను బట్టి విదితమవుతున్నది. జాతీయ రాజకీయాలపై గతంలోనే ఆయన అమితమైన ఆసక్తిని ప్రదర్శించడం ఆ క్రమంలోనే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను మరియు జాతీయ పార్టీల నేతలను కలుసుకొని జాతీయ రాజకీయాలలో చలనం తెచ్చారు. పట్టు వదలని విక్రమార్కుడిగా కేసీఆర్ కు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే ఆ పేరుకు సార్ధకత చేకూర్చారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ చూపించిన తెగువ, పట్టుదల చరిత్ర లిఖితం. ఈ నేపథ్యంలోనే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సంకల్ప బలంతో జాతీయ రాజకీయాలను చుట్టి రావాలని ఆకాంక్షతో ఉన్నారు. ఇతర రాజకీయ పార్టీలతో పోలిస్తే, పార్టీలకు నేతృఎత్వం వహిస్తున్న అగ్ర నేతలతో పోల్చిన పక్షంలో తానేమి తక్కువ కాదని అభిప్రాయం కేసీఆర్ లో ఉంది. నూతనంగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర స్థితిగతులను గాడికి తెచ్చే యత్నంలో జాతీయ రాజకీయాల పట్ల తొలుత నిరాసక్తతను ప్రదర్శించారు.రెండోసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం కెసిఆర్ జాతీయ రాజకీయాలపై దృఎష్టి సారించారు. ఆ దశలోనే కొంతమేరకు ఆయన తన ప్రయత్నాలలో కొంతమేరకు సఫలీకృఎతులయ్యారు. కేంద్ర ప్రభుత్వంతో ఢీ అంటే ఢీ అంటున్న క్రమంలో కేంద్ర నిర్వాకాలను జాతీయ పార్టీల దృఎష్టికి తేవడంలోసక్సెస్ అయ్యారు. ఎప్పటికైనా కేంద్రంపై ప్రకటించిన రాజకీయ యుద్ధాన్ని ఆపేది లేదని ప్రతిన బూనారు. హోరా హోరీగా సాగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాల అంశాన్ని మరోసారి స్పృఎశించారు . మరోసారి జాతీయ రాజకీయాల్లో నేపథ్యంలో కేంద్ర బిందువు అయ్యారు.

సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో లోక్ సభ ఎన్నికలను ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఇటు బీజేపీ, అటు కాంగ్రెస్ మెజార్టీ సీట్లను గెలుచుకోలేవని సెలవివ్వడం సంచలనాత్మకంగా మారింది. కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయాలంటే ప్రాంతీయ పార్టీలు కీలక పాత్ర పోషిస్తాయని అంచనా వేశారు. కేంద్రంలో వచ్చేది సంకీర్ణమే అని జోస్యం చెప్పారు. గతంలో కర్ణాటక కు చెందిన దేవగౌడ ప్రధాన మంత్రిగా రికార్డ్ సృఎష్టించారు. ప్రాంతీయ పార్టీలలో అప్పట్లోనే దేశంలోనే అత్యున్నతమైన ప్రధానమంత్రి పదవిపై ఆయన ఆశలు చిగురించేలా చేయడం జరిగింది. పలువురు ప్రాంతీయ పార్టీ నేతలకు సైతం ప్రధానమంత్రి పదవి చేజారి పోయిన సంఘటనలు ఉన్నాయి. అయితే తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీగా జాతీయ స్థాయిలో ఆవిర్భవించిన అనంతరం వేల్లానుకునే కసరత్తు ముమ్మరమైనది. ఆ క్రమంలోనే కేసీఆర్ బిజీగా ఉన్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రానికి అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. దీంతో తాత్కాలిక విరామం ప్రకటించినట్లయింది. అసెంబ్లీ ఎన్నికలు పూర్తికాగానే జాతీయ రాజకీయాలలో పూర్తిస్థాయిలో దృఎష్టిని కేంద్రీకరించాలని కేసీఆర్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ సీట్లను తెలుసుకోవాలని వ్యూహం చంద్రశేఖర రావు మదిలో మెదలుతున్నది.తెలంగాణలో బీఆర్ఎస్కు బీజేపీకి ఒప్పందం ఉన్నదని కాంగ్రెస్, కాదు కాదు బీఆర్ఎస్కు కాంగ్రెస్ల మధ్యే చీకటి ఒప్పందం అని బీజేపీ ఆరోపణలు చేస్తున్నది. తమది ప్రజలతో ఒప్పందం అని చెప్పి ఇరు పార్టీలనూ బీఆర్ఎస్ విమర్శిస్తున్నది. తమది ఇప్పటికే ప్రాంతీయ పార్టీ కాదని తమది జాతీయ పార్టీ అని బి.ఆర్.ఎస్ స్పష్టం చేయడం జరిగింది.భారతీయ జనతా పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి తాము ఏమి తీసిపోమని సంకేతాలు ఇచ్చింది.మెజార్టీ ఎంపీ సీట్లు సాధించిన పక్షంలో భారత ప్రధానమంత్రి పదవి లక్ష్యాన్ని చేరుకోవడం కష్ట సాధ్యమైంది కాదనే ఆలోచన కేసీఆర్ లో ఉందని తాజా పరిణామాలను బట్టి విధితమవుతున్నది.కేంద్రంలో బీజేపీ కానీ, కాంగ్రెస్ కానీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోదని సీఎం కేసీఆర్ ఘంటాపతంగా చెబుతున్నారు. అయితే, బీజేపీతో బీఆర్ఎస్కు ఒక అవగాహన ఉన్నదనే సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయనే ప్రచారం ఉంది. వీటిని కౌంటర్ చేయడానికే సీఎం కేసీఆర్ ఈ సంకీర్ణ ప్రభుత్వం అనే టాపిక్ను ముందుకు తెచ్చినట్టు విశ్లేషిస్తున్నారు. అయితే, కేసీఆర్ కామెంట్తో మరోసారి థర్డ్ ఫ్రంట్ అంశం ముందుకు వచ్చింది.థర్డ్ ఫ్రంట్ అంటూ గతంలో కేసీఆర్ జాతీయ రాజకీయాలలో కలకలం సృఎష్టించారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్దవ్ ఠాక్రే, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్, ఢిల్లీ కేజ్రీవాల్లతో ఆయన చర్చలు జరిపారు. అదేవిధంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో కూడా పర్యటించడం జరిగింది. తన పర్యటనల ద్వారా కేసీఆర్ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. బీజేపీయేతర, కాంగ్రెస్సేతర కూటమిని ప్రాంతీయ పార్టీలతో ఏర్పాటు చేయాలని అనుకున్నారు. ఆ రెండు జాతీయ పార్టీలకు సవాల్ విసరాలని సూచించారు. కానీ, ఆ థర్డ్ ఫ్రంట్ కార్యరూపం దాల్చలేదు. బీజేపీ ఎన్డీయేలో ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్ ఇండియా కూటమిలోనూ ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ముఖ్యంగా కేసీఆర్ చెప్పిన థర్డ్ ఫ్రంట్ పార్టీలు ఇండియా బ్లాక్లో చేరిపోయాయి. జేడీఎస్ ఎన్డీయేలో చేరిపోయింది. బీజేడి కి చెందిన ఒడిశా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్ మాత్రం ఇరుపక్షాలకు సమాన దూరం పాటిస్తున్నారు. కేంద్రంలోని పార్టీకి ఈ సమానదూరం కొంచెం తగ్గుతుంది.



కానీ, రాజకీయాలు డైనమిక్గా ఉంటాయి. ఎప్పుడు ఏమైనా జరగొచ్చు. ఇండియా కూటమిలో ఇంకా సీట్ల మీద చర్చ జరగకముందే పొరపొచ్చాలు బయటపడుతున్నాయి. యూ. పీ కి చెందిన అఖిలేశ్ యాదవ్ సహా పలువురు నేతలు ఇండియా కూటమిపై అసంతృఎప్తి వ్యక్తపరిచారు. అసమ్మతి బయటికి పొక్కినా కూటమి నుంచి మాత్రం ఏ పార్టీకి వైదొలగలేదు.

ఒక ఫ్రంట్ ఏర్పాటు చేయాలనే దానికి ఒక లక్ష్యం, భావజాల సామీప్యత, ప్రతికూల అంశాలను పక్కనపెట్టడం, కూటమి నాయకత్వం, సీట్ల పంపకం, ఇలా చాలా అంశాలపై ఏకాభిప్రాయం కుదరాల్సి ఉంటుంది. దీనికి సుదీర్ఘ కసరత్తు అవసరం. ప్రస్తుతమున్న సమయంలో ఇది సాధ్యం కాకపోవచ్చనే అంచనాలు ఉన్నాయి. అయినప్పటికీ సమకాలీన రాజకీయాలలో అపర చాణక్యరీతిని ప్రదర్శించే కల్వకుంట్ల చంద్రశేఖర రావు లక్ష్యసాధనలో సుదీర్ఘ కసరత్తు చేసేందుకు సంసిద్ధులవుతున్నారు. తాను మొండోడిని అంటూ అనేకసార్లకెసిఆర్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తన మొండితనమే కీలక భూమిక పోషించిందని ప్రకటించారు. తాజాగా కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే లక్ష్య సాధన విషయంలో వెనకంజ వేసే ప్రసక్తే లేదని సంకేతాలను ఇవ్వడం

గమనార్హం. తాజా వ్యాఖ్యలతో మరోసారి రాజకీయ ప్రకంపనలు అనివార్యమే అని భావిస్తున్నారు. ఎన్డీఏ తో పాటు ఇండియా కూటమిలోని పార్టీలపై కూడా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేకంగా దృఎష్టి సారించడం జరిగింది. ఆయా పార్టీల ప్రాంతీయ మరియు జాతీయ నేతలతో ఇప్పటికే ఆయన టచ్ లో ఉన్నారు

రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం ద్వారా మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన పక్షంలో పూర్తిస్థాయి జాతీయ రాజకీయాలపై దృఎష్టి కేంద్రీకరించాలని దృఎఢ నిశ్చయంతో ఉన్నారు. ఫలితంగానే ఉభయతారకంగా తెలంగాణ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో మరోసారి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం మరియు ప్రాంతీయ పార్టీల హవా అనివార్యమని సూత్రీకరించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జాతీయ రాజకీయాలలో కూడా తన మొండితనం ఏంటో రుచి చూపిస్తానంటూ కెసిఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. నూతన సంవత్సరం 2024 సంవత్సరం నుంచి భారత రాజకీయాలలో కేసీఆర్ అత్యంత ప్రభావశీలుర నేతలలో ఒకరిగా మారే అవకాశాలు లేకపోలేదు.

# బిజినెస్



## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**307 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్**
**90 పాయింట్లు పుంజుకున్న నిఫ్టీ**
**3 శాతం వరకు లాభపడ్డ టీసీఎస్ షేరు విలువ**

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండవ రోజు లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన ట్రేడింగ్ కొద్ది సేపటికే పుంజుకుంది.ఆ తరువాత చివరి లాభా ల్లోనే కొనసాగాయి. గురువారం ట్రేడింగ్ ముగి సే సమయానికి సెన్సెక్స్ 307 పాయింట్లు లాభపడి 65,982కు చేరు కుంది. నిఫ్టీ 90 పరుగులు పుంజుకుని 19,765 వద్ద స్థిరపడింది.బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్ : టీసీఎస్ (2.90%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ (2.81%), టెక్ మహీంద్రా (2.77%), ఇన్ఫోసిస్ (2.32%), బజాజ్ ఫైనాన్స్ (1.96%).టాప్ లూజర్స్ : యాక్సిస్ బ్యాంక్ (-1.51%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-1.45%), ఐటీసీ (-0.78%), ఐసీఐసీఐ బ్యాంక్ (-0.53%), ఎల్ అండ్ టీ (-0.51%).

## నిరుపేద పిల్లలకు వండర్లా హాలిడేస్ ఆహ్వానం




బాలల దినోత్సవం సందర్భంగా కమ్యూనిటీ ఔట్రీచ్ యొక్క హృదయపూర్వక సంజ్ఞలో, వండర్లా హాలిడేస్ 197 మంది నిరుపేద పిల్లలను వారి హైదరాబాద్ పార్క్కు ఆహ్వానించింది, వారికి అద్భుతం మరియు ఉత్సాహంతో నిండిన రోజును అందిస్తోంది. పిల్లలు ఉద్యానవన ప్రవేశం, భోజనాలు, థ్రిల్లింగ్ రైడ్లను అన్వేషించడం మరియు వారి కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అనేక రకాల ఆన్-గ్రౌండ్ కార్యకలాపాలు మరియు పోటీలలో పాల్గొనడం వంటి కార్యక్రమాలతో ఆనందకరమైన కార్యకలాపాలతో ఆవిష్కృతమైంది. ఈ బాలల దినోత్సవం, వండర్లా మన దేశంలోని యువ హృదయాలకు చిరునవ్వులను, నవ్వును మరియు ఆనందాన్ని పంచింది. కమ్యూనిటీకి తిరిగి ఇచ్చే హృదయపూర్వక సంజ్ఞలో, వండర్లా 600 మంది నిరుపేద పిల్లలకు హృదయపూర్వక ఆహ్వానాన్ని అందించింది, దాని పార్కులలో వారికి ఒక రోజు అద్భుతం మరియు ఉత్సాహాన్ని అందిస్తోంది. బెంగుళూరు, కొచ్చి, హైదరాబాద్లో ఒక్కో లొకేషన్లో 200 మంది పిల్లలకు ఆతిథ్యం ఇచ్చారు. ఈ యువ మనసుల జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజును రూపొందించాలనే లక్ష్యంతో, సానుకూల ప్రభావాన్ని చూపడంలో వండర్లా యొక్క అంకితభావాన్ని ఈ చొరవ ప్రతిబింబిస్తుంది. వండర్లా ఈ 600 మంది పిల్లలకు పార్క్కు ఉచిత ప్రవేశంతోపాటు కాంప్లిమెంటరీ భోజనం మరియు మరిన్నింటిని అందించింది. ఈ సందర్భంగా వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె. చిట్టిలప్పిల్లి మాట్లాడుతూ వండర్లాలో, బాల్యంలోని ఆనందం మరియు అమాయకత్వాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను మేము విశ్వసిస్తాము. ఇది ఇవ్వగలిగినందుకు మాకు ఎనలేని ఆనందాన్ని ఇస్తుంది. బాలల దినోత్సవం రోజున ఈ యువ ఛాంపియన్లకు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా మా సంఘానికి తిరిగి రండి. వారికి మరియు వారి కుటుంబాలకు మరవురాని జ్ఞాపకాలను సృష్టిం చడం మా లక్ష్యం అని అన్నారు.

## నెట్ వర్క్ని పెంచుకుంటున్న ఎయిర్ ఆసియా




న్యూఢిల్లీ ... భారతీయ విమానయాన రంగంలో తనదైన ముద్ర వేస్తూ అగ్రపథాన దూసుకుపోతోంది ఎయిర్ ఆసియా. ఆసియా మరియు ఆసియా పసిఫిక్లోని 130 గమ్యస్థానాల విస్తృత సేవలందిస్తూ అద్భుతమైన నెట్ వర్క్ ని కలిగి ఉంది. అంతేకాకుండా మిలియన్ల కొద్దీ భారతీయ ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తూ.. భారతదేశాన్ని ప్రపంచానికి అనుసంధానించడానికి ఎయిరి ఆసియా కట్టుబడి ఉంది.ఎయిర్ ఆసియా ప్రస్తుతం భారతదేశం నుండి నేరుగా మలేషియ, థాయ్లాండ్ లాంటి 10 దేశాలకు సేవలందించే బలమైన నెట్వర్క్ను కలిగి ఉంది. ఎయిర్ ఆసియా మలేషియా (ఫ్లైట్ కోడ్ ఏకే) మరియు ఎయిర్ ఆసియా థాయ్లాండ్ (ఫ్లైట్ కోడ్)కు వారానికి 104 విమానాలు నడుస్తున్నా యి. ఇక మధ్యస్థ దూరాలకు సంబంధించి ఎయిర్ ఆసియా వెసర్స్ మలేషియా (విమాన కోడ్ డి7) న్యూ ఢిల్లీ మరియు అమృతసర్ నుండి కౌలాలంపూర్కు వారానికి 08 విమానాలతో రెండు ప్రత్యక్ష మార్గాలను కూడా అందిస్తుంది. భారతదేశానికి ఎయిర్ ఆసియా అందిస్తున్న సేవల ద్వారా భారతదేశం అంతటా ఉన్న ఎయిర్ ఆసియా అతిథులకు తక్కువ ధరలోనే అద్భుతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా ఎయిర్ ఆసియా ఏవియేషన్ లిమిటెడ్ గ్రూప్ సీఈఓ శ్రీ బో లింగం మాట్లాడుతూ.. ఎయిర్ ఆసియా కు భారతదేశం ఎల్లప్పుడూ కీలకమైన మార్కెట్. దేశంలోని మా కార్యకలాపాలలో ఈ మధ్యకాలంలో వచ్చిన మార్పులను అనుసరించి, మేము మార్కెట్కు మరింతగా సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నాము. మేము ఈ ఏడాది జనవరి మరియు నవంబర్ మధ్య భారతదేశం నుండి 1,601,601 మంది అతిథులను విమానయానం చేసాము. మా ఛార్జీలు మరియు కనెక్టివిటీ ద్వారా ఇది సాధ్యమైంది అని అన్నారు ఆయన.

## ఎల్జి నుంచి సరికొత్త వాష్టవర్




భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ డ్యూరబుల్ బ్రాండ్ అయిన ఎల్జి ఎలక్ట్రానిక్స్, ఈరోజు భారత మార్కెట్లో ఎల్జి వాష్టవర్ను అధికారికంగా విడుదల చేసినట్లు వెల్లడించింది. లాండ్రీ చేసే విధానాన్ని పునర్నిర్వచించడంలో ఎల్జి యొక్క నిబద్ధతకు నిదర్శనం, వాష్టవర్. భారతీయ గృహాల కోసం లాండ్రీ అనుభవాన్ని పునర్నిర్వచించగలమని వాగ్దానం చేస్తూ హార్డ్వేర్ మరియు సాఫ్ట్వేర్ రెండింటినీ సజావుగా మిళితం చేసే యూనిబాడీ డిజైన్ను పరిచయం చేస్తోంది. కాంపాక్ట్ సైజులో (600 మిమీ 1655 మిమీ 660 మిమీ) అందుబాటులో ఉంది, ఎల్జి వాష్టవర్ విభిన్న శ్రేణి నివాస స్థలాలకు అనుగుణంగా రూపొందించబడిన ఆదర్శవంతమైన పరిష్కారాన్ని అందిస్తుంది.

ఎల్జి వాష్టవర్ అసాధారణమైన లాండ్రీ అనుభవాన్ని అందించడానికి అత్యాధునిక హార్డ్వేర్ మరియు సాఫ్ట్వేర్లను కలిపి లాండ్రీ ఉపకరణాలను పునర్నిర్వచించే వినూత్న యూనిబాడీ డిజైన్ను కలిగి ఉంది. సెంటర్ కంట్రోల్ ప్యానెల్, వినియోగదారులకు సులభమైన యాక్సెస్ మరియు నియంత్రణను నిర్ధారిస్తుంది. ఈ ఆకర్షణీయమైన డిజైన్ స్పేస్ వినియోగాన్ని పెంచడమే కాకుండా మీ లాండ్రీ ప్రాంతం యొక్క సౌందర్య ఆకర్షణను కూడా పెంచు తుంది. ఎల్జి వాష్టవర్ గ్రీన్/బీజ్ కలర్ కాంబినేషన్లో అందుబాటులో ఉంది.

ఈ ఆవిష్కరణ పై ఎల్జి ఇండియా ఎండి శ్రీ హాంగ్ జు జియోన్ మాట్లాడుతూ, లాండ్రీ సొల్యూషన్స్ ప్రపంచంలో ఒక గొప్ప మైలురాయి ఎల్జి వాష్ టవర్. ఇది హార్డ్వేర్ మరియు సాఫ్ట్వేర్లను సజావుగా మిళితం చేస్తుంది, ఇది లాండ్రీ అనుభవాన్ని సమర్థవంతంగా మాత్రమే కాకుండా ఇంటిలో అధిక స్థలం ఆక్రమించకుండా మరియు చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. దాని కృత్రిమ మేధ-ఆధారిత సాంకేతికతతో, ఈ వాష్ టవర్ లాండ్రీ నుండి ఊహించిన పనిని తీసుకుంటుంది, మీ బట్టలు అత్యంత జాగ్రత్తగా నిర్వహించబడుతున్నాయని నిర్ధారిస్తుంది అని అన్నారు. పూర్తిగా స్థలాన్ని సద్వినియోగం చేసుకోవటంతో పాటుగా సమర్థవంతమైన లాండ్రీ అనుభవాన్ని అందిస్తుంది. ఎల్జి వాష్టవర్ గరిష్ట అమ్మకపు ధర రూ. 2,75,000

## హీరా రంఝాతో రుషా బ్లిజ్జా ట్రెడిషనల్ బౌండరీలు




డైనమిక్ డుయో రుషా బ్లిజ్జా , డ్యాన్స్ ఫ్లోర్లను తగలబెట్టడంలో ప్రసిద్ధి చెందింది, వారి తాజా మాస్టర్ పీస్ హీరా రంఝా తో ఆకర్షణీయమైన ప్రయాణానికి సంగీత ప్రియులను ఆహ్వానిస్తున్నారు. షెఫాలీ అల్వారెజ్ యొక్క మనోహరమైన గాత్రంతో సహకారం . ఈ ట్రాక్ సమకాలీన అంశాలతో క్లాసికల్ ఇండియన్ ఫోక్ మ్యూజిక్ యొక్క గొప్ప టేప్స్ట్రీని మిళితం చేస్తుంది, ఇది శ్రోతలకు సుసంపన్నమైన అనుభవాన్ని అందిస్తుంది. హీరా రంఝా సంప్రదాయం మరియు ఆధునికత మధ్య ఒక వారధిగా పనిచేస్తుంది, ఇది లోతైన మరియు ఆత్మను కదిలించే శ్రవణ అనుభవాన్ని సృష్టించే సామరస్యపూర్వకమైన సినర్జీని అందిస్తుంది. ప్రతి నోట్ మరియు బీట్తో ప్రేక్షకులను సాధారణ స్థాయికి మించి తీసుకెళ్తున్న ఈ ట్రాక్ ఆధ్యాత్మిక ఔన్నత్యం యొక్క సారాంశాన్ని కలిగి ఉంటుంది.

షెఫాలీ అల్వారెజ్తో కలిసి రుషా బ్లిజ్జా ఒక మరవురాని సంగీత రత్నాన్ని నైపుణ్యంగా రూపొందించారు, అది సంగీత సన్నివేశంలో అలలు చేయడానికి సిద్ధంగా ఉంది. రుషా (పౌరుష్ కుమార్), హీరాతో రంజా ' మాట్లాడుతూ బ్లిజ్జా మరియు నేను లీనమయ్యే అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ పాట యొక్క మంచి బీట్లు మరియు ఆకర్షణీయమైన రిథమ్ మా శ్రోతలకు ఉత్తేజకరమైన ప్రయాణాన్ని సృష్టిస్తాయి. ఈ ట్రాక్కి వచ్చే ప్రతిస్పందన కోసం నేను వేచి ఉండలేను. ఇది నా హృదయంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది మరియు ప్రేక్షకులు కూడా దీన్ని ఇష్టపడతారని ఆశిస్తున్నాను అని తెలిపారు.బ్లిజ్జా ( అమాన్ ఖరే ), 'హీరా రంఝా' ఒక లీనమయ్యే సాహసం. ఇది శ్రోతలను వారి కళ్ళు మూసుకుని, విడిచిపెట్టి, రుషా మరియు నేను వారి కోసం జాగ్రత్తగా రూపొందించిన సంగీత ప్రయాణాన్ని ప్రారంభించమని బలవంతం చేస్తుంది. రుషాతో ఈ ట్రాక్ని నిర్వహించడం ఒక ఉత్తేజకరమైన అనుభవం, నేను దానిని పూర్తిగా ఆస్వాదించానుఅని పేర్కొన్నారు.

## స్టార్ హెల్త్ ఆరోగ్య బీమా డిజిటల్




స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్, భారతదేశంలోని ప్రముఖ స్వతంత్ర ఆరోగ్య బీమా సంస్థ తన డిజిటల్-ఓన్లీ హెల్త్ పాలసీ స్మార్ట్ హెల్త్ ప్రోను ప్రారంభించింది. ఈ విధానం ఐదు ఐచ్ఛిక యాడ్-ఆన్ కవర్ల నుండి ఎంచుకోవడం ద్వారా కస్టమర్లకు వారి కవరేజీని వ్యక్తిగతీకరించడానికి సౌలభ్యాన్ని అందిస్తుంది. భారతదేశంలోని డిజిటల్-స్థానిక జనాభా యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం లక్ష్యంగా, ఈ పాలసీ వ్యక్తులు రూ.5 లక్షల నుండి రూ.1 కోటి వరకు విభిన్న కవరేజీల నుండి వారి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా బీమా మొత్తాన్ని ఎంచుకోవడానికి అనుమతిస్తుంది. ఈ వినూత్న ఉత్పత్తి వ్యక్తులు సమగ్ర ఆరోగ్య బీమాను సురక్షితం చేసే విధానాన్ని మార్చడానికి సెట్ చేయబడింది. ఈ పాలసీ కస్టమర్లకు వారి అవసరాలకు బాగా సరిపోయే ఐదు యాడ్ ఆన్ ఐచ్ఛిక కవర్లతో వారి బీమా కవర్ను అనుకూలీకరించుకునే స్వేచ్ఛను అందిస్తుంది, తద్వారా కస్టమర్లకు వారి పాలసీలపై మరింత నియంత్రణ లభిస్తుంది.

స్మార్ట్ హెల్త్ ప్రో 2 పెద్దలు మరియు 3 పిల్లల వరకు కుటుంబాలకు వ్యక్తిగత మరియు ఫ్లోటర్ కవర్లను అందిస్తుంది. ఈ ఉత్పత్తి ఆయుష్ చికిత్సలు, ఆధునిక చికిత్సలు మరియు గృహ సంరక్షణ చికిత్సతో సహా అనారోగ్యాలు లేదా ప్రమాదాల కారణంగా ఆసుపత్రిలో చేరడానికి అతుకులు లేని కవరేజీని నిర్ధారిస్తుంది. నూతన వధూవరులు, నవజాత శిశువులు మరియు దత్తత తీసుకున్న పిల్లలకు ఈ పాలసీ మధ్యంతర చేరికలను కల్పిస్తుంది. పాలసీదారులు స్టార్ హెల్త్ యొక్క 247 ఉచిత టెలిమెడిసిన్ సంప్రదింపులకు కూడా యాక్సెస్ను కలిగి ఉంటారు మరియు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే నిర్వహించబడే వెల్నెస్ ప్రోగ్రామ్లలో పాల్గొనవచ్చు.

స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కో. లిమిటెడ్ ఎండి ఆనంద్ రాయ్ మాట్లాడుతూ, స్మర్ట్ హెల్త్ ప్రో అనేది స్టార్ హెల్త్ యొక్క ఆవిష్కరణ, వ్యక్తిగతీకరణ మరియు యాక్సెసిబిలిటీకి సంబంధించిన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. నేటి డైనమిక్ ప్రపంచంలో, ఆరోగ్య బీమా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఉండాలి. ఈ డిజిటల్-ఫస్ట్ ఇనిషియేటివ్ సమగ్ర కవరేజీని అందించడమే కాకుండా కుటుంబాలు తమ పాలసీలను సులువుగా రూపొందించుకోవడానికి అధికారం ఇస్తుంది. మేము అంతరాలను తొలగిస్తున్నాము, ఆరోగ్య బీమాను కలువుకొని మరియు యూజర్ ఫ్రెండ్లీగా చేస్తున్నాము, ముఖ్యంగా యువత మరియు గ్రామీణ వర్గాల కోసం. స్మార్ట్ హెల్త్ ప్రోతో, మేము బీమాను అందించడం మాత్రమే కాదు; మేము మనశ్శాంతిని అందజేస్తున్నాము, ప్రతి ఒక్కరూ వారికి అవసరమైనప్పుడు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందగలరని నిర్ధారిస్తున్నాము. డిజిటల్ మాధ్యమం మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కాలంలో, భారతదేశ సాంకేతిక పరిజ్ఞానం ఉన్న తరం అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ఉత్పత్తిని పరిచయం చేయడం మాకు సంతోషంగా ఉంది. అన్నారు.

## హెచ్డిఎఫ్సి బ్యాంక్ స్టే సేఫ్, స్టే విజిల్ క్యాంపెయిన్

HDFC BANK
We understand your world


న్యూఢిల్లీ : ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన హెచ్డిఎఫ్సి బ్యాంక్, ఇంటర్నేషనల్ ఫ్రాడ్ అవేర్నెస్ జ్ఞాపకార్థం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపిఎ) సహకారంతో 'బ్యాంకింగ్/ఫైనాన్షియల్ సైబర్ క్రైమ్ ప్రివెన్షన్ అండ్ డిటెక్షన్' అనే అంశంపై ఒక రోజు సమావేశాన్ని నిర్వహించింది. ఈ కాన్ఫరెన్స్ ద్వారా, హెచ్డిఎఫ్సి బ్యాంక్ సైబర్ నేరాల నివారణపై వారి అంతర్దృష్టులు, అనుభవాలు మరియు ఉత్తమ అభ్యాసాలను పంచుకోవడానికి మరియు సైబర్ భద్రత మరియు స్థితిస్థాపకతను పెంపొందించడానికి నిర్దిష్ట మరియు చర్య తీసుకోదగిన సిఫార్సులను రూపొందించడానికి నిపుణులు, అభ్యాసకులు, విధాన రూపకర్తలు మరియు వాటాదారులకు ఒక వేదికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కాన్ఫరెన్స్లో ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఐఐపిఎ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (4సి), నేషనల్ సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేటర్ ఢిల్లీ పోలీస్ నుండి ప్రముఖ ప్రముఖులు పాల్గొన్నారు. హర్యానా పోలీసులు, ఉత్తరప్రదేశ్ పోలీసులు మరియు ప్రముఖ బ్యాంకులు మరియు ఆర్థిక మధ్యవర్తుల నుండి సీనియర్ అధికారులు.

రిటైర్డ్ డి.జి ఎస్ఎన్ త్రిపాఠి (రిటైర్డ్. ఐఏఎస్ మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో, సైబర్ క్రైమ్కు వ్యతిరేకంగా పోరాటంలో ఐక్యత అవసరం. సహకారం మరియు అవగాహన మన బలమైన కవచాలుగా ఉండాలి. ఈ రకమైన సహకారం మరియు గుర్తింపును ప్రోత్సహించడం ద్వారా, మేము మా రక్షణను పటిష్టం చేసుకోవచ్చు మరియు సురక్షితమైన మరియు స్థితిస్థాపకమైన ఆర్థిక ప్రకృతి దృశ్యం కోసం పని చేయవచ్చు. ఈ చొరవ డైలాగ్లను బలోపేతం చేస్తుందని మరియు సైబర్క్రైమ్ యొక్క పెరుగుతున్న ముప్పు నుండి వ్యక్తులు మరియు సంస్థలను రక్షించగల సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడానికి సిఫార్సులతో ముందుకు రావడానికి మేము సానుకూలంగా ఉన్నాము. సైబర్ బెదిరింపులకు వ్యతిరేకంగా మనం కలిసి నిలబడదాం, వ్యక్తులు మరియు సంస్థల భద్రత మరియు నమ్మకాన్ని ఒకే విధంగా నిర్ధారిద్దాం.

ఈ సందర్భంగా హెచ్డిఎఫ్సి బ్యాంక్ రిటైల్ పోర్ట్ఫోలియో మేనేజ్మెంట్ అండ్ ఫ్రాడ్ కంట్రోల్ గ్రూప్ హెడ్శ్రీప్రశాంత్ మెహ్రా మాట్లాడుతూ, సైబర్ నేరాలు వ్యక్తులు మరియు సంస్థల గోప్యత మరియు శ్రేయస్సుతో పాటు జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు. సైబర్ మోసాలపై అవగాహన పెంపొందించడం అత్యవసరం మరియు హెచ్డిఎఫ్సి బ్యాంక్ స్టే సేఫ్, స్టే విజిల్ క్యాంపెయిన్, అలా చేయడానికి బ్యాంక్ చేసిన మరో చొరవ. హెచ్డిఎఫ్సి బ్యాంక్ గత నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో సెక్యూర్ బ్యాంకింగ్ చొరవ కింద సైబర్ ఫ్రాడ్ అవేర్నెస్ వరాష్లను నిర్వహిస్తోంది. మోసాల బారిన పడకుండా వారిని రక్షించే సురక్షిత బ్యాంకింగ్ పద్ధతుల గురించి కూడా బ్యాంక్ ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. ఈ కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనేవారి మధ్య సంభాషణ మరియు సహకారాన్ని పెంపొందించడం మరియు సైబర్ భద్రత మరియు స్థితిస్థాపకతను పెంపొందించడానికి నిర్దిష్టమైన మరియు చర్య తీసుకోదగిన సిఫార్సులను రూపొందించడం మా లక్ష్యం.

## డాక్టర్ రెడ్డీస్ నెరివియోకు యుఎస్ఎఫ్డిఏ-ఆమోదం



హైదరాబాద్ డా. రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ ; ఇకపై డా. రెడ్డీస్ అని పిలవ బడేది), ఒక గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ, రోల్ అవుట్ను ప్రకటించింది. భారతదేశంలోని నెరివియోఎ, యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అనే అత్యాధునికమైన మైగ్రేన్ యొక్క డ్రగ్-ఫ్రీ మేనేజ్మెంట్ కోసం ధరించగలిగే థెరపీ పరికరాన్ని ఆమోదించింది.

ఈ విషయంపై ఎం.వి. రమణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బ్రాండెడ్ మార్కెట్స్ (ఇండియా మరియు ఎమర్జింగ్ మార్కెట్స్), డాక్టర్ రెడ్డీస్, మాట్లాడుతూ నెరివియోఎ యొక్క రోల్-అవుట్ డిజిటల్ థెరప్యూటిక్స్ లోకి మా ప్రవేశాన్ని సూచిస్తుంది. ఇది మాత్రల భారాన్ని తగ్గించడం మరియు దీర్ఘకాలిక లేదా చికిత్సకు కష్టతరమైన వ్యాధులలో నాన్-స్పెసిఫిక్ మందులపై ఆధారపడటాన్ని తగ్గించే సామర్థ్యం కారణంగా వైద్యులు మరియు రోగులచే దత్తత తీసుకోవడం పెరుగుతున్న ప్రాంతం. మైగ్రేన్ వ్యాధి భారం, దాని సంబంధిత లక్షణాలు, సమర్థవంతమైన చికిత్స లేకపోవడం మరియు శ్రేయస్సు, జీవన నాణ్యత మరియు ఉత్పాదకతపై ప్రభావం చూవుతున్నందున, నెరివియోఎని భారతదేశానికి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. ఇది యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ -ఆమోదించబడిన, డ్రగ్-ఫ్రీ, నాన్-ఇన్వాసివ్, భారతదేశంలో మైగ్రేన్కు సంబంధించిన మొట్టమొదటి-రకం ఉత్పత్తి మరియు అనుకూలమైన భద్రతా ప్రొఫైల్ను అందిస్తుంది. ఈ ఉత్పత్తి మైగ్రేన్ రోగులలో నిజమైన అన్మెట్ క్లినికల్ అవసరాన్ని తీరుస్తుందని మేము నమ్ముతున్నాము. మేము రోగి మరియు హెచ్సిపి ఫీడ్బ్యాక్ను స్వీకరించడానికి ఎదురుచూస్తున్నాము. మా కోర్ జెనరిక్స్ వ్యాపారం మా ప్రస్తుత వృద్ధిని కొనసాగిస్తూనే, గ్రా వలె నెరివియో మా ఇ-కామర్స్ వెంచర్ 'సెలెవిడా వెల్నెస్'లో చేరింది మరియు మా వినూత్న ఉత్పత్తుల కార్యక్రమాలలో భాగంగా భారతదేశానికి టోరిపాలిమాబ్ మరియు పైరోటినిబ్ వంటి నవల మాలిక్యూల్లను తీసుకురావడానికి మా ఇటీవలి ఒప్పందాలు భారతదేశంలో రోగుల శ్రేయస్సు మరియు ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందనన్నారు.

### యథాతథంగా బంగారం ధర

## పైపైకి వెండి ధర



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధరలు గురువారం ఫ్లాట్గా కొనసాగాయి. కిలో వెండి మాత్రం రూ. 300 మేర పెరిగింది. ఢిల్లీలో తులం బంగారం ధర రూ. 61210 వద్ద కొనసాగుతున్నదని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ పేర్కొంది. మరొక వైపు కిలో వెండి ధర రూ. 300 మేర పెరిగి రూ. 75300 వద్ద నిలిచింది. బుధవారం కిలో వెండి ధర రూ. 75 వేల వద్ద కొనసాగింది. గ్లోబల్ మార్కెట్లలో బంగారం ధర స్వల్పంగా తగ్గింది. ఔన్స్ బంగారం ధర 1967 డాలర్లు, ఔన్స్ వెండి ధర 23.50 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. బుధవారం స్థాయిలోనే గురువారం బంగారం ధరలు కొనసాగాయి. ఫెడ్ రిజర్వు కీలక వడ్డీ రేట్లపై అమెరికా మాక్రో డేటా ప్రభావం చూపుతుందని భావిస్తున్నామని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. మరొక వైపు, గోల్డ్ ఫ్యూచర్స్ మార్కెట్లో ధర స్వల్పంగా రూ. 151 పెరిగింది. గురువారం మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో స్పాట్ గోల్డ్కు డిమాండ్ పెరగడంతో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ. 151 మేర పెరిగి రూ. 60262 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయంగా న్యూయార్క్లో ఔన్స్ బంగారం ధర 0.25 శాతం పెరిగి 1969.20 డాలర్లు పలికింది.

## గ్రామాభివృద్ధిలో టివిఎస్ మోటర్ కంపెనీ



తిరుపతి, : టివిఎస్ మోటర్ కంపెనీ మరియు సుందరం-క్లేటన్ లిమిటెడ్ యొక్క సామాజిక విభాగం, శ్రీనివాసన్ సర్వీసెస్ ట్రస్ట్ , సమగ్ర గ్రామాభివృద్ధిలో భాగంగా రెండు పైపు కల్వర్టులను నిర్మించటం తో పాటుగా రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్ను ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లా, వెంకట గిరి మండలం, జువిమణి ఖండ్రిగ గిరిజన గ్రామంలోని పేద ప్రజల కోసం కమ్యూనిటీ స్థానిక ప్రభుత్వం నుండి క్రియాశీల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసింది.

ఈ మౌలిక సదుపాయాలను ఎం కిరణ్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి, గూడూరు మరియు . సూర్యనారాయణ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, గూడూరు ప్రారంభించారు. రెండు పైప్ కల్వర్టతో కూడిన ఈ మౌలిక సదుపాయాలు వర్షాకాలంలో ప్రజలు బయటి ప్రపంచం నుండి ప్రాథమిక అవసరాలను పొందేందుకు వీలుగా అవసరమైన మార్గాలుగా పనిచేస్తాయి. అదనంగా, రివర్స్ ఆస్మాసిస్ ప్లాంట్ స్వచ్ఛమైన మరియు సురక్షితమైన తాగునీటిని అందించడం ద్వారా కమ్యూనిటీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది, మొత్తం శ్రేయస్సుకు దోహదం చేస్తుంది. మరో గిరిజన గ్రామమైన నీలకొండావురంలో నీటి సరఫరా చర్యలపై కూడా ఎస్ఎస్టి పని చేస్తోంది. ఈ రెండు గ్రామాల ప్రజలకు సుమారు రూ.17 లక్షలు మొత్తం పెట్టుబడితో ఈ సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. దీనిని అనుసరించి, వెంకటగిరి మండలంలో సమాజానికి విశేషమైన అంకితభావం, అభిరుచి, కరుణతో సేవలందిస్తున్న 12 మంది ప్రభుత్వ అధికారులను సన్మానించడానికి ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం మరియు సమాజ భాగస్వామ్యంతో రానున్న సంవత్సరాల్లో 10 గిరిజన కుగ్రామాలలో సమగ్ర అభివృద్ధిని సాధించే లక్ష్యంతో పరివర్తన యాత్రను ప్రారంభించింది.

## అజ్మల్ పెర్ఫ్యూమ్స్ అల్టిమేట్ పండుగ ఆఫర్



న్యూఢిల్లీ: అజ్మల్ పెర్ఫ్యూమ్స్, వారసత్వం, ఎంటర్ప్రైజ్ మరియు అభిరుచికి సంబంధించిన కథను చెప్పే పేరు. హాజీ అజ్మల్ అలీ అనే వ్యక్తి యొక్క కథ, అతను పెర్ఫ్యూమ్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు, అది నేడు అత్యంత గౌరవనీయమైన పేర్లలో ఒకటి.

అజ్మల్ పెర్ఫ్యూమ్ల మూలాలు భారతదేశంలోని అస్సాంలోని హోజాయ్ అనే చిన్న గ్రామం నుండి గుర్తించబడతాయి, ఇక్కడ హాజీ అజ్మల్ అలీ ఒక కల కంటే మరేమీ లేకుండా అడవిలోకి ప్రవేశించాడు. వ్యాపారపరంగా వరి రైతు, హాజీ అజ్మల్ అలీ తన కుటుంబం యొక్క అదృష్టాన్ని మరియు పరిమళం యొక్క ముఖాన్ని మార్చడానికి అగర్వుడ్ చెట్టు నుండి విలువైన ఔద్ కోసం వెతుకుతున్నాడు. తన ప్రయత్నంతో సంపాదించిన ఔద్తో మరియు కొద్దిపాటి పొదుపుతో, అతను 50వ దశకంలో కలల నగరమైన ముంబైకి ముఖ్యమైన తరలింపును చేసాడు.హాజీ అజ్మల్ అలీ యొక్క ప్రసిద్ధ వారసత్వాన్ని ఇప్పుడు అతని రెండవ మరియు మూడవ తరం అదే అభిరుచి మరియు ఖచ్చితత్వంతో ముందుకు తీసుకువెళుతోంది. మా విస్తరణ రహస్యం చాలా సులభం. మా కస్టమర్ల ఆకాంక్షలను తీర్చడం ద్వారా మరియు వారితో జ్ఞాపకాలను రూపొందించడం ద్వారా వారిని ఆకట్టుకోవాలని మేము విశ్వసిస్తున్నాము. ఈ నిజాయితీ, ఆవిష్కరణ మరియు న్యాయమైన వ్యాపార విధానాలు అజ్మల్కు నిజమైన విజయాన్ని అందించాయి.అజ్మల్ పెర్ఫ్యూమ్స్ నేడు 300కి పైగా అత్యుత్తమ మరియు అత్యంత ఆకర్షణీయమైన సువాసనలతో కూడిన విస్తారమైన పోర్ట్ఫోలియోతో కార్పొరేట్ సంస్థగా బలంగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 240+కి పైగా 'క్రాఫ్టింగ్ మెమోరీస్' షోరూమ్లతో అజ్మల్ బలమైన రిటైల్ ఉనికిని కలిగి ఉన్నాడు. అజ్మల్ అంతర్జాతీయ స్థాయిలో కూడా ఉనికిని కలిగి ఉన్నాడు, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 50 దేశాలకు మా అద్భుతమైన ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది, డ్యూటీ ఫ్రీ లొకేషన్లు మరియు ఎయిర్లైన్స్లో కూడా ప్రత్యేకంగా ఉన్నారు.

fincare Small Finance Bank | బ్రాంచ్ చిరునామా మార్పు కొరకు బహిరంగ ప్రకటన

ఇది సాధారణ ప్రజలకు మరియు **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క కస్టమర్లకు, కింది బ్రాంచ్ చిరునామా మార్చబడుతుందని తెలియజేయడం. బ్రాంచ్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్ని ఖాతాలు/లావాదేవీలు అలాగే ఉంటాయి. లొకేషన్ యొక్క పాత మరియు కొత్త చిరునామా యొక్క వివరాలు అలాగే మార్పు యొక్క ప్రభావవంతమైన తేదీతో అనుబంధం-Aగా నోటీసుతో జతచేయబడింది. కస్టమర్లు తమ లావాదేవీల కోసం బ్రాంచ్ మేనేజర్‌ని/కొత్త లొకేషన్‌ను సందర్శించాలని కోరారు.
మరింత సమాచారం కోసం, దయచేసి మమ్మల్ని సందర్శించండి లేదా క్రింది శాఖ యొక్క బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించండి. ఈ నోటీసుతో అనుబంధించబడిన అనుబంధం-Aలో బ్రాంచ్ మేనేజర్ యొక్క సంప్రదింపు నంబర్ అందించబడింది. **ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.**

"Annexure-A"

| స.ం. | బ్రాంచ్ | రాష్ట్రం | చిరునామా మార్పు కొరకు అమలు తేదీ | పాత చిరునామా | క్రొత్త చిరునామా | సంప్రదించ వలసిన నెం. |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆర్మూర్ - 10662 | తెలంగాణ | 09-12-2023 | ఇం.నం.1-2-36/5, 1వ అంతస్తు, గాంధీ రోడ్, శాస్త్రి నగర్, ఆర్మూర్ కొటక్ మహీంద్ర బ్యాంక్ పైన, మండలం - ఆర్మూర్ - జిల్లా - నిజామాబాద్-503224(TS) ఇండియా | 1వ అంతస్తు, పి నెం. 01, సర్వే నెం. 103, మామిడిపల్లి, విజయ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, యంజి హాస్పిటల్ రోడ్, ఆర్మూర్ జిల్లా నిజామాబాద్ - 503224 (TS) | 9959322783 |






# మధ్య ప్రదేశ్‌లో నేడే పోలింగ్



న్యూఢిల్లీ : మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఛత్తీస్‌గఢ్‌లో రెండవ, చివరి విడత పోలింగ్ శుక్రవారం

**● ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం ● సభలు, ర్యాలీలతో హెూరెత్తిన మధ్య ప్రదేశ్ ● 634 ర్యాలీలతో బీజేపీ టాప్ ● కాంగ్రెస్ ర్యాలీలు 350 ● ఛత్తీస్‌గఢ్‌లో నేడు రెండో విడత పోలింగ్**

జరగనున్నిది. రెండు రాష్ట్రాల్లో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. కాగా, మధ్య ప్రదేశ్‌లో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పదుల సంఖ్యలో ర్యాలీలు, సభలు నిర్వహించాయి. పార్టీల అగ్ర నేతలు వాటిలో పాల్గొని విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. మధ్య ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఇప్పటివరకు అత్యధికంగా 634 ర్యాలీలు తీసింది. కాంగ్రెస్ 350 ర్యాలీలు నిర్వహించింది. బీజేపీ ర్యాలీల్లో ప్రధాని 15 చోట్ల పాల్గొన్నారు. ప్రతిపక్షంపై ఎక్కువగా విమర్శలు చేసిన వారిలో ప్రధాని నరేంద్ర మోడీ అగ్ర స్థానంలో నిలిచారు. ఆ తరువాత బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. కాంగ్రెస్ నుంచి పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎక్కువ ప్రచారం చేసిన వారిలో ఉన్నారు. బీజేపీ నుంచి ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, కాంగ్రెస్ నుంచి మాజీ సీఎం కమల్ నాథ్ ఒక్కొక్కరు వందకు పైగా ఎన్నికల ర్యాలీలలో ప్రసంగించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ప్రయోజనాలు వివరిస్తూ కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రధాని మోడీ 15 ర్యాలీలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా, ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల సంఘం నియమించిన ప్రత్యేక పరిశీలకులు, ప్రధాన ఎన్నికల అధికారి రెండవ దశ వోటింగ్‌కు ముందు రాయ్‌ఘర్ మహాసముంద్ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలను సందర్శించి ఎన్నికలకు సంబంధించిన సన్నాహాలను సమీక్షించారు. ప్రత్యేక జనరల్ అబ్జర్వర్ ధర్మేంద్ర ఎస్. గంగ్వార్, ప్రత్యేక పోలీసు పరిశీలకుడు నీల్ కుమార్ శర్మ, ప్రత్యేక వ్యయ పరిశీలకుడు రాజేష్ తుతేజా జిల్లా కేంద్రంలో సమావేశం నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు అవసరమైన ఆదేశాలు ఇచ్చారు.

## నియంత్రణ కోల్పోయి భూవాతావరణంలోకి ప్రవేశించిన

# చంద్రయాన్-3 లాంచ్ వెహికల్

**● జూలై 14న చంద్రయాన్ -3 ప్రయోగం ● నియంత్రణ కోల్పోయిన లాంచ్ వెహికల్ ఎల్‌వీఎం3 ఎం4లోని క్రయోజనిక్ పైభాగం ● మొన్న మధ్యాహ్నం 2.42 గంటలకు ఘటన**



బెంగళూరు : చంద్రయాన్-3ని విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిన లాంచ్ వెహికల్ ఎల్‌వీఎం3 ఎం4లోని క్రయోజనిక్ పైభాగం నియంత్రణ కోల్పోయి భూ వాతావరణంలోకి ప్రవేశించింది. ఉత్తర పసిఫిక్ మహాసముద్రంపై దీని ప్రభావ పాయింట్ ఉన్నట్లు అంచనా వేసిన ఇస్రో దీని చివరి గ్రౌండ్ ట్రాక్ మాత్రం భారత్ మీదుగా వెళ్లలేదని తెలిపింది. బుధవారం మధ్యాహ్నం 2.42 గంటలకు ఇది భూ వాతావరణంలోకి ప్రవేశించినట్లు తెలియజేసింది. చంద్రయాన్-3ని ఈ ఏడాది జూలై 14న విజయవంతంగా ప్రయోగించారు. 124 రోజుల తరువాత రాకెట్ భాగం భూవాతావరణంలోకి ప్రవేశించింది. ఇంటర్ ఏజెన్సీ స్పేస్ డెర్బిస్ కో ఆర్డినేషన్ కమిటీ (ఐఏడీసీ) ప్రకారం ఎల్వీఎం3 ఎం4 క్రయోజనిక్ ఎగువ దశ 25 ఏళ్ల జీవిత కాలానికి అనుగుణంగా ఉన్నట్లు ఇస్రో తెలిపింది.

# హమాస్ ఆయుధాల డెన్‌గా ఆసుపత్రి

**● ఇజ్రాయెల్ అనుమానాలు నిజమే ● ఒళ్లు గగుర్పొడిచే వీడియో ● హమాస్ ఆయుధాగారంగా గాజాలోని అల్‌షిపా ఆసుపత్రి ● ఎమ్మారై భవనంలో కుప్పలు తెప్పలుగా ఆయుధాలు ● ఔషధాలు, ఆయుధాలు ఒక చోటే ● ఎమ్మారై మెషీన్ వెనుకే ఏకే-47 తుపాకులు**



గాజా : హమాస్ ఉగ్రవాదులు ఆసుపత్రులను రక్షణ కవచంగా ఉపయోగించుకుంటున్నారని ఇజ్రాయెల్ చేస్తున్న ఆరోపణలకు బలం చేకూర్చే వీడియో విడుదలైంది. గాజాలోని అల్ షిఫా ఆసుపత్రి ఎమ్మారై భవనంలో గుట్టల కొద్దీ ఆయుధాలు బయట పడ్డాయి. ఎమ్మారై మెషీన్ ఉన్న గదిలోనే ఏకే 47, బ్యాక్‌ప్యాక్స్, ఇతర ఆయుధాలు కనిపించాయి. అంతే కాదు. ఆసుపత్రి మొత్తాన్ని ఉగ్రవాదులు ఆయుధాల డెన్‌గా మార్చేశారు. ఇజ్రయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) ఈ బాగోతాన్ని వీడియో ద్వారా బయట పెట్టింది. 6.59 నిమిషాల నిడివి ఉన్న ఆ వీడియోలో ఐడీఎఫ్ అధికారి ఒకరు ఆసుపత్రి మొత్తం తిరుగుతూ ఉగ్రవాదులు ఆయుధాలు ఎక్కడెక్కడ దాచిందీ సవివరంగా చూపించారు. ర్యాక్‌లలో ఔషధాలతో పాటు ఆయుధాలు, కత్తులు, బులెట్ ప్రూఫ్ జాకెట్లు కనిపించాయి. ఎమ్మారై గదిలో కంప్యూటర్, కమ్యూనికేషన్ రేడియో, ఫోన్, సీడీలు కూడా ఉన్నాయి. వాటిని విశ్లేషించవలసి ఉందని పేర్కొన్నారు. మొత్తంగా చూస్తే అది పేరుకే ఆసుపత్రి అని తెలుస్తోంది. యుద్ధం నేపథ్యంలో ఆసుపత్రుల్లో ఔషధాలకు కొరత ఉందన్న వార్తలను అధికారి గుర్తు చేస్తూ, అక్కడ ఔషధాలు గుట్టలుగా పడి ఉండడాన్ని చూపించారు. హమాస్ అరాచకాలకు ఇంతకు మించి ఉదాహరణ అవసరం లేదని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి జొనాథన్ కన్రికస్ పేర్కొన్నారు. హమాస్ అధినేత ఇంటిపై బాంబులు కురిపించిన ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు ఇది ఇలా ఉండగా, గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్నాయి. హమాస్ అధినేత ఇస్మాయిల్ హనియే ఇంటిపై ఇజ్రాయెట్ ఫైటర్ జెట్లు బాంబులు కురిపించాయి. ఈ దాడుల్లో ఆయన ఇల్లు ధ్వంసమయింది. దీనికి సంబంధించిన వీడియోలను ఇజ్రాయెల్ రక్షణ శాఖ విడుదల చేసింది. హమాస్ అధినేతగా హనియేను పలు దేశాలు గుర్తించాయి. దీనిపై ఇజ్రాయెల్ రక్షణ శాఖ స్పందిస్తూ, హనియే నివాసం టెర్రరిస్టు కార్యకలాపాలకు నిలయమని, ఇజ్రాయెల్ సైన్యం, ప్రజలపై టెర్రరిస్టు దాడులకు సంబంధించిన సమావేశాలు ఇక్కడే జరుగుతుంటాయని, ఇక్కడి నుంచే ఆదేశాలు వెళుతుంటాయని తెలిపింది. 1990 దశకంలో ఇస్మాయిల్ హనియే లైమ్‌లైట్‌లోకి వచ్చారు. అప్పట్లో ఆయన హమాస్ వ్యవస్థాపకుడు షేక్ అహ్మద్ యాసిన్‌కు కుడిభుజంగా ఉన్నారు. 2004లో యాసిన్ హత్యకు గురయ్యారు. 2006లో జరిగిన ఎన్నికల్లో హమాస్ గ్రూప్ గెలుపొందింది. హనియే ప్రధాని అయ్యారు. 2017లో ఆయన హమాస్ అధినేత అయ్యారు.

# కరెంట్ కావాలా? కటిక చీకటి కావాలా?

**● కర్నాటక వెళ్లి కాంగ్రెస్ నిర్వాకాలను చూడండి ● అక్కడ ఇచ్చిన హామీలన్నీ అమలు కాని వైనం ● ఓడిపోయే పార్టీ ఇచ్చే మాటలకు విలువ ఏముంటుంది ● ఆలోచించండి- ఆశీర్వదించండి ● ఉద్యమకారులను అణచివేసింది కాంగ్రెస్ వాళ్లే కదా ● ఆ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పండి ● రాష్ట్ర మంత్రి హరీష్ రావు పిలుపు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ ,నవంబర్ 16: ఉద్యమ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ కోసం వీరోచితంగా పోరాడుతున్న ఉద్యమకారులను అణచివేసిందని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. ఎన్నికల్లో అధికారం కోసం కల్లబొల్లి హామీలను ఇస్తున్నదని, తెలంగాణ కోసం తామేదో ఉద్ధరిస్తామంటూ మోసం చేసేందుకు సిద్ధమవుతుందని ధ్వజమెత్తారు. గురువారం జహీరాబాద్, నర్సాపూర్ , పటాన్ చెరు లలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు .ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్ని అబద్దాలైనా చెబుతుందని విమర్శించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో చాలా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అక్కడ వాటిని అమలు చేయడం లేదని ఎందుకని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఎన్ని అబద్దాలైనా చెబుతుందని, ప్రజలను మోసం చేయడమే ఆ పార్టీకి తెలుసని విమర్శించారు.కర్ణాటకలో హామీలు అమలు చేయకుండా,గెలవని తెలంగాణలో హామీలు ఇస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో సెల్ ఫోన్ ఛార్జింగ్కు కూడా కరెంట్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. స్విచ్ వేస్తే కరెంట్ కావాలా? కటిక చీకటి కావాలా? అని ప్రశ్నించారు. తెలంగాణలో గెలవలేమని తెలిసి కాంగ్రెస్ ఇష్టమొచ్చినట్లు హామీలు ఇస్తుందని మండిపడ్డారు. ఐదు గంటల కరెంట్ కావాలంటే కాంగ్రెస్ ఓటేయాలని,24 గంటలు కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు.కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు ఇచ్చిన కాంగ్రెస్,అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అయినా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ మోసం తెలియాలంటే కర్నాటక వెళ్లి చూసొచ్చి ఓటేయాలని హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు క్రమంగా రూ. 16,000కు పెంచుతామని హరీష్ రావు చెప్పారు. జనవరి నుంచి అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.15 లక్షలకు పెంచనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అంటే అవినీతికి గ్యారెంటీ అని, కాంగ్రెస్ అంటే కుమ్ములాటలకు గ్యారెంటీ అని, కాంగ్రెస్ అంటే స్కాములకు గ్యారంటీ అని, కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలకు గ్యారెంటీ అని, కాంగ్రెస్ అంటే రైతు ఆత్మహత్యలకు గ్యారెంటీ అని, కాంగ్రెస్ అంటే పేదరికానికి గ్యారెంటీ అని విమర్శించారు. అయితే వారెంటీ ముగిసిన కాంగ్రెస్ పార్టీ హామీలకు గ్యారెంటీ ఎవరని ప్రశ్నించారు.

# బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ప్రజాస్వామ్య హక్కు

**● కాంగ్రెస్, బిజేపి ప్రకటించే మేనిఫెస్టోలో ● బీసీ బిల్లు పెట్టాలని అంశాని చేర్చాలి ● బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి ● బీసీ బిల్లు పెట్టకపోవడం వల్ల రాజకీయంగా బిచ్చగాళ్లను చేశారు ● మండల కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి ● రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్, బిజేపి పార్టీలు ప్రకటించనున్న మేనిఫెస్టోలో బీసీ బిల్లు పెట్టి, చట్ట సభలలో బి.సి.లకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ప్రస్తావన పెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. బీసీ బిల్లు వల్లన ఉపయోగం లేదు. దేశంలో బీసీలందరూ బీసీలకు రాజ్యాధికారంలో వాటా కోరుతున్నారు. బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తే ఈ పార్టీల నాయకుల ఆధిపత్యం పోయి ఎవరి దయాదాక్షం మీద ఆధారపడకుండ బీసీలకు 50% ఎమ్మెల్యే/ఎంపీ టికెట్లు వస్తాయి అన్నారు. లేకపోతే ప్రతి ఎన్నికల ముందు బీసీలు టికెట్ల కోసం ఉద్యమాలు, పోరాటాలు, సభలు పెట్టి ఒత్తిడి తేవాల్సి వస్తుంది. గత 76 సంవత్సరాలుగా బీసీలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుంది. కనీసం బీసీ డిక్లరేషన్ లో రాజకీయ రిజర్వేషన్లు పెడితే ఆ పార్టీపై కొంత నమ్మకం ఏర్పడేది. కాంగ్రెస్ - బిజెపి పార్టీలు బిల్లు పెట్టడానికి ఎందుకు ముందుకు రావడం లేదు. బీసీలు ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్య దేశాలలో బీసీలకు జనాభా ప్రకారం విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో వాటా దక్కాలి. ఇది రాజకీయ రాజ్యాంగ బద్ధమైన హక్కు గత 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుంది. బి.సిలకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలనే డిమాండ్ సమర్పించారు. రాజకీయ రంగంలో ఈ 75 సంవత్సరాల కాలంలో బి.సి ల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటివల సేకరించిన గణాంకాల ద్వారా తెలిది. కేంద్ర మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రి వర్గంలో, లోక్ సభ, రాజ్య సభ, రాష్ట్ర అసెంబ్లీ లు, కౌన్సిల్సు లో 75 సంవత్సరాల బి.సి ల ప్రాతినిధ్యం సర్వే చేసి లేక్కిచగా, 14 శాతం దాటలేదంటే బి.సి లకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుంది. బి.సిలకు విద్యా-ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉన్నవి. కాని రాజకీయ రిజర్వేషన్లు పెట్టలేదు. అంతేకాదు ఎస్సీ ఎస్టీలకు లకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టారు. కాని బి.సిలకు పెట్టలేదు. సామాజిక వర్గాలను విభజించి పాలిస్తున్నారని విమర్శించారు. బి.సి లకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని గణాంకాలు తెలువుతునాయి 29 రాష్ట్రాలలో 16 రాష్ట్రాల నుండి ఒక్క బి.సి. పార్లమెంట్ సబ్యులు లేరు.అలాగే లోక్ సభలో 545 లోక్ సభ సభ్యులలో బి.సి లు కేవలం 96 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ లో 119 , లు ఉంటే బి.సి లు కేవలం 22 మంది మాత్రమే ఉన్నారు. తెలంగాణ రాష్టంలో 33 జిల్లాలు ఉండగా 20 జిల్లాల నుంచి ఒక్క బి.సి శాసనసభ్యులు లేరు. 129 బి సి కులాలు ఉండగా 120 కులాలు ఇంతవరకు అసెంబ్లీ గడప తొక్కలేదు. ఇంత తక్కువ ప్రాతినిథ్యం చూస్తే ఇదెలా ప్రజస్వామ్యమవుతుంది. 75 సంవత్సరాల ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బి.సి లకు రాజకీయ రంగంలో 14 శాతం, ఉద్యోగ రంగంలో 9 శాతం. పారిశ్రామిక రంగంలో ఒక శాతం, ప్రైవేటు రంగంలోని ఉద్యోగాలలో 5 శాతం ప్రాతినిథ్యం లేదంటే చట్ట సభలలో బి.సి లకు జనాభా ప్రకారం వాటా ఇవ్వవలిసిన ఆవశ్యకతను తెలువుతుంది. 56 శాతం జనాభా గల బి.సి లకు ప్రాతినిథ్యం ఏది? బి.సిలు ఓట్లు వేయడానికేనా. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారింది. డబ్బుల ప్రభావం ఎన్నికల మీద విపరీతంగా వుంది. ఇలాంటి పరిస్తితులలో డబ్బులు లేని బి.సి లు ఎన్నికలలో గెలవలేరు. ఈ దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని విమర్శించారు. బి.సిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు బర్రెలు పందులు పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే కేవలం రెండు సిఫార్సులు మాత్రమే అమలుచేశారు. మిగతా 38 సిఫార్సులు ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. రాజ్యాంగబద్ధమైన కమిషన్ సిఫార్సులకు విలువలేదా? అమలు చేయరా? ఈ పేదకులాలు అభివృద్ధి చెందకూడదా? బి.సి. కులాలను కులకోణంలో చూసి ఈర్ష్య, ద్వేషాలతో అణచివేస్తున్నారు.

# బీఆర్ఎస్ అన్ని వర్గాలను మోసం చేసింది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకు రావాలన్నా లక్ష్యంగా విస్తృతంగా కార్యకర్తలు, నాయకులతో ప్రచారం కొనసగిస్తున్నాం. బిజెపికి చెందిన బిసి ముఖ్య మంత్రి కావడం ఖాయం. బిసి ముఖ్య మంత్రి అంటే అన్ని వర్గాలకు చెందిన వ్యక్తి. అభివృద్ధి సంక్షేమం సమదృష్టితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన అంశం అని రాజ్యసభ సభ్యుడు బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు.60 లక్షలకు పైగా యువత ఈ ఎన్నికల్లో ప్రధాన ప్రచార అస్త్రంగా మారారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా కేంద్రంగా ఉద్యమించిన యువత.. నేడు స్వరాష్ట్రంలో మోసానికి గురయ్యారు. నిరుద్యోగులు, యువత పల్లెల్లో, పట్టణాల్లో, వాడవాడలా కేసీఆర్ ప్రభుత్వ మోసాలను వివరిస్తూ.. వారిని ఓడించడమే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి ఆగమైన యువత.... కూలీలుగా మారలేక, బతుకు భారంగా మారి, ఆత్మాభిమానం చంపుకోలేక ధీనస్థితిలో ఉన్నారు. కొలువుల సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తే.. కొలువుల అంశాన్ని అడ్డంపెట్టుకుని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్... అసెంబ్లీ వేదికగా లక్షా 90 వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పింది. ఉద్యోగాలివ్వకుండా మోసం చేసింది. పదవీవిరమణ పొందిన ఉద్యోగ ఖాళీలతో కలిపి మొత్తం రాష్ట్రంలో మొత్తం 3లక్షలకు పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి.టీఎస్ పీఎస్సీ లో 25 లక్షల మంది పేర్లు నమోదు చేసుకుని, ఉద్యోగాల కోసం వెంపర్లాడుతున్నారు.తెలంగాణలో లక్షా 91,126 ఉద్యోగాలు ఖాళీలున్నాయని పీఆర్సీ నివేదిక ఇచ్చింది.ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 50 నుంచి 60 లక్షల మంది నిరుద్యోగ యువత ఉన్నారు.ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ వేయకుండా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది. డీఎస్సీ వేయకుండా నియామకాలు జరపకపోవడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు మూసివేయడంతో పేద పిల్లల చదువులు అర్ధాంతరంగా ముగిసిపోతున్నాయన్నారు. మిషన్ భగీరథ, హార్టికల్చర్ శాఖలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ లో నో వర్క్ పేరిట ఉద్యోగాలను ఊడగొట్టింది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానమే ఉండదని చెప్పిన బీఆర్ఎస్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇయ్యకుండా మోసం చేసింది. ముఖ్యమంత్రి కుటుంబసభ్యులు రాజకీయ ఉద్యోగాలను మాత్రం రెగ్యులరైజ్ చేసుకున్నారు. కాని, పేద యువతపై మనసురాలేదు.తెలంగాణ ఏర్పడేనాటికి ఉద్యోగ ఖాళీలు... భర్తీ చేసిన ఉద్యోగాల లెక్కలు చెప్పకుండా... ట్విట్టర్ పిట్ట మసిపూసి మారేడుకాయ చేసిన చందంగా మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడు.2018 ఎన్నికల మేనిఫెస్టోలో 3016 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వకుండా దగా చేశారు.గత బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి సంబంధించి ఊసేలేదు.కొలువులు ఇవ్వని, నిరుద్యోగ భృతి ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారు.రాష్ట్రంలో కొత్త జిల్లాలు, కొత్త కమిషనరేట్లు, గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు. దానికనుగుణంగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలి. కాని చేయకుండా మోసం చేశారు.1200 మంది నిరుద్యోగులు ఉద్యమంలో బలిదానమయ్యారు. త్యాగాల వునాదులపై ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగ యువతను కేసీఆర్ దగా చేశారు.

# కాంగ్రెస్‌ను చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుంది

**● రంగులు మార్చే కాంగ్రెస్ మనకెందుకు? ● తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్‌ది పేగు బంధం ● నియమకాలు, ప్రాజెక్టులపై కేసులు వేస్తూ నంగనాచిలా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ ● రాహుల్ గాంధీ మొహబ్బత్ కా దుకాణ్ అంటే రేటెంత రెడ్డి సీట్లు అమ్మే దుకాణం తెరిచారు ● సీఎం కేసీఆర్ కంటే గొప్పగా ఆలోచన చేసేవారు, పనిచేసేవారు ఎవరూ లేరు : కల్వకుంట్ల కవిత**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీని చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు అన్ని రంగులు మార్చుతారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ తెలంగాణ ప్రజలతో బీఆర్ఎస్ పార్టీది పేగు బంధమని స్పష్టం చేశారు. తెలంగాణను వుట్టించిందే సీఎం కేసీఆర్ అని, ఆ తర్వాత రైతు బంధు, బీడీ కార్మికులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మిని వుట్టించిందే సీఎం కేసీఆర్ అని వివరించారు. నియామకాలపై, ప్రాజెక్టులపై కాంగ్రెస్ పార్టీ వాళ్లు కేసులు వేస్తూ మళ్లీ ఏమీ తెలియనట్టు నంగనాచిలా గ్రామాల్లోకి వచ్చి సీఎం కేసీఆర్ పై ఆరోపణలు చేస్తారని ధ్వజమెత్తారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ తో కలిసి కవిత గారు వెల్లుల్ల గ్రామంలో, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఎన్నికలప్పుడే రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి వస్తారు. అందుకే ఆయనకు నేను ఎలక్షన్ గాంధీ అని పేరు పెట్టాను. ఆయన హిందీలో మొహబ్బత్ కా దుకాణ్ (ప్రేమను పంచుతాం) అని హిందీలో అంటే... ఇక్కడ హిందీ రాని రేటెంత రేవంత్ రెడ్డి రాహుల్ దుకాణ్ అంటున్నారని దుకాణం తెరిచి సీట్లన్ని అమ్ముకున్నారు. అని వ్యాఖ్యానించారు. వచ్చేది సీఎం కేసీఆర్ ప్రభుత్వం కాబట్టి ఇక్కడ బీజేపీ గెలిచినా లాభం లేదని, బీజేపీ అభ్యర్థి గెలిచినా ఒంటి కొమ్ము సొంటికాయలా ఉంటారు కానీ అధికారంలోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీతో ఒక అణాపైసా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. 50 ఏళ్లుకుపైగా రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏమీ చేయలేదని, మహిళలకు బీడీల గతి పట్టించిందే కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. వాట్సప్ లో వచ్చే మెసేజీలను నమ్మవద్దని యువతకు సూచించారు. తెలంగాణ హక్కల కోసం నిరంతరం కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ వస్తే కరెంట్ రాదని ఉమ్మడి రాష్ట్రం చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, అలాంటి అపోహలను పటాపంచలు చేసి దేశంలోనే తెలంగాణను సీఎం కేసీఆర్ అగ్రగామిగా నిలిపారన్నారు. సీఎం కేసీఆర్ కష్టపడకపోతే 24 గంటల కరెంటు రాకపోతుండేనని, 24 గంటల పాటు కరెంటు వస్తుందంటే దాని వెనుక సీఎం కేసీఆర్ చెమట, రక్తం, మేధస్సు, కష్టం దాగి ఉన్న విషయాన్ని గమనించాలని కోరారు. మూడు గంటల పాటే కరెంటు చాలని రేవంత్ రెడ్డి అంటున్నారని, ఈ నేపథ్యంలో తప్పుడు పార్టీకి ఓటేస్తే కరెంటు గుల్లవుతుందని చెప్పారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్నాటకలో అదే పరిస్థితి నెలకుందని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ కష్టపడ్డారు కాబట్టి పేద ప్రజల పట్ల ఆలోచన ఉంది కాబట్టి రైతన్నల బాగు కోసం కృషి చేశారు కాబట్టి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ కల్పనలోనూ తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని తెలియజేశారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ అయ్యాయని, ఇప్పటికే లక్షా 60 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రానికి దాదాపు 22 వేల ప్రైవేటు కంపెనీలు వచ్చాయని, దాంతో 30 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.





# ధరణి పోర్టల్ వెనుక మూడేళ్ల కష్టం

## బంగాళాఖాతంలో వేస్తారంట : కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ ఆగ్రహం

● కాంగ్రెస్ కథ కంచికే ● ఆ పార్టీ హామీలన్నీ కట్టుకథలే ● మళ్లీ బిఆర్ఎస్ దే విజయం ● సత్తా చాటుతం - బుద్ధి చెబుతాం ● ఓటరులారా జరభద్రం ● ధరణిపై కాంగ్రెస్ వైఖరి శుద్ధ అబద్ధం ● ఆ పథకం పై మూడేళ్ల కృషి ఉంది ● రైతుబంధు సృష్టికర్తను నేనే ● నీళ్లు, నిధులు, నియామకాలపై దృష్టి పెట్టాం ● కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు ● మన సమాజాన్ని ఏడిపించినోళ్లు మంచి చేస్తారంటే నమ్మం● బట్టేబాజ్ మాటలతో తస్మాత్ జాగ్రత్త ● 400 మంది ఉద్యమకారులను కాల్చి చంపింది కాంగ్రెస్ పాలకులు కాదా? ● ప్రజా ఆశీర్వాద సభలలో సిఎం కేసీఆర్





తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాదు : తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శని తగులుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. గురువారం రాష్ట్రంలోని నర్సాపూర్, బోథ్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తెలంగాణను ఏడిపించిందే కాంగ్రెస్ పార్టీ అంటూ చురకలంటించారు. భూ వివాదాలు వుండకూడదని 3 ఏళ్లు కష్టపడి ధరణి తీసుకొచ్చామన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారని, ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా, ధాన్యం డబ్బులు ఎలా వస్తాయని కేసీఆర్ నిలదీశారు. రైతుబంధు పథకాన్ని కలలో కూడా ఎవరూ ఊహించలేదన్నారు. రైతు చనిపోతే వారం రోజుల్లోనే రూ.5 లక్షల బీమా అందిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన ఎలా వుందో, బీఆర్ఎస్ పాలన ఎలా వుందో బేరీజు వేసుకోవాలని కేసీఆర్ పిలువునిచ్చారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణితి వచ్చిన దేశాలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజలకు వున్న ఏకైక ఆయుధం ఓటని,ఓటు వేసే ముందు ప్రజలు విచక్షణతో ఆలోచించాలని కేసీఆర్ పిలువునిచ్చారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పార్టీ వాళ్లు ద్రోహులని మండిపడ్డారు. వారితో చాలా జాగ్రత్తగా ఉండాలని ఓటర్లను హెచ్చరించారు.అభ్యర్థుల గుణగుణాలు చూసి ఓటు వేయాలని,బీఆర్ఎస్ వుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని ఆయన అన్నారు. 1969లో 400 మంది తెలంగాణ ఉద్యమకారులను కాంగ్రెస్ కాల్చి చంపిందని కేసీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో పరిస్థితులు ఎలా వుండేవో ప్రజలు ఆలోచించాలని సీఎం పిలువునిచ్చారు.కాంగ్రెస్ హయాంలో సాగు, తాగునీటి, కరెంట్ కష్టాలు వుండేవని కేసీఆర్ చురకలంటించారు. కాంగ్రెస్ హయాంలో రూ.200 పింఛను వుండేదని,వందల్లో వున్న పింఛన్ను వేలల్లోకి పెంచామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీటిపై పన్ను రద్దు చేశామని కేసీఆర్ వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని.. రైతుబంధు వస్తుందని ఎవరైనా ఊహించారా అని సీఎం ప్రశ్నించారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విశ్వసించామని.. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని కేసీఆర్ పేర్కొన్నారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. రైతుబంధు దుబారానో, కాదో ప్రజలు ఆలోచించాలని సీఎం పిలువునిచ్చారు. రైతుబంధు రూ.16 వేలకు పెరగాలంటే బీఆర్ఎస్ గెలవాలని ఆయన తెలిపారు. 24 గంటల కరెంట్ వృథా అని రేవంత్ రెడ్డి అంటున్నారని, రైతులకు 3 గంటల కరెంట్ చాలు అని అంటున్నారని కేసీఆర్ ఎద్దేవా చేశారు. రైతులు 10 హెచ్పీ మోటార్లు వాడాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, రైతులకు 10 హెచ్పీ మోటార్లు వాడే సామర్థ్యం వుంటుందా అని సీఎం ప్రశ్నించారు. ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారని, ధరణి తీసేస్తే రైతుబంధు, రైతుబీమా, ధాన్యం డబ్బులు ఎలా వస్తాయని కేసీఆర్ నిలదీశారు. భూ వివాదాలు వుండకూడదని 3 ఏళ్లు కష్టపడి ధరణి తీసుకొచ్చామన్నారు. దరఖాస్తు పెట్టకుండానే రైతులకు నగదు ఖాతాల్లో జమ అవుతుందనీ,కాంగ్రెస్ హయాంలో మంజీరా, హల్దీ నదులు ఎలా వుండేవని కేసీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం మంజీరా, హల్దీ నదులు జీవ నదుల్లా వున్నాయని సీఎం తెలిపారు. నిజామాబాద్ రూరల్ బోథ్,నర్సాపూర్ నియోజకవర్గాలలో భారత రాష్ట్ర సమితి పార్టీ తరవున పోటీ చేస్తున్న అధికారిక అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలువునిచ్చారు.

# పని చేసే ప్రభుత్వాన్ని గెలిపించండి

● అల్లాపూర్ నుండి బాలానగర్ మీదుగా కుత్బుల్లాపూర్ వరకు కొనసాగిన రోడ్ షో ● అక్కడక్కడ బహిరంగ సభలు ● బీఆర్ఎస్ పార్టీలో చేరికలు ● భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు ● తొమ్మిదిన్నర ఏళ్ళు అధికారం ఇస్తే ఆరున్నర యేళ్ళే పని చేశాం ● కమ్మ కాపు క్షత్రియ భవనాలకు మాధవరం కృష్ణారావు ప్రోత్సాహంతోనే స్థలాల కేటాయించాం ● హైదరాబాద్ వాసులు పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించాలి: కేటీఆర్ ● టీఆర్ఎస్‌లో చేరిన గొట్టిముక్కల పద్మారావు, సినీ డైరెక్టర్ సృజనా రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గురువారం రోడ్ షో నిర్వహించి సుడిగాలి పర్యటన చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ నుండి ప్రారంభమైన కేటీఆర్ రోడ్ షో మూసాపేట్, కైలాపూర్, రెయిన్ బో విస్టా, ఫోర్త్ ఫేస్, లోధా, మలేషియన్ టౌన్షిప్ నుండి ఫోరమ్ మాల్ కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ రోడ్ షో లోనే సీనియర్ నాయకులు గొట్టిముక్కల పద్మారావు, ప్రముఖ సినీ డైరెక్టర్ సృజనా రావు లను బీఆర్ఎస్ లోకి ఆహ్వానిస్తూ గులాబీ కండువా మెడలో వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మాధవరం కృష్ణ రావు కాబోయే ఎమ్మెల్యే 9 ఏళ్లలో మేము పని చేసింది ఆరున్నర సంత్సరలు మాత్రమే, కరొనతో కొంత కాలం పోయిందన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంది .. ఏక్కడి ప్రాంతం వారైనా మాకు సమానమే కులం, ప్రాంతం పేరుతో కేసీఅర్ ఎనాడు చూడలేదు, పెట్టుబడి దారులకు స్వాగతం పలుకుతూ రాష్ట్ర అభివృద్ధి చేశాం అని అన్నారు. చెన్నై నుండి వచ్చిన రజినీ కి హైదరాబాద్ అభివృద్ధి కనపడింది ,కానీ ఇక్కడ గజిని లకు అర్థం కావడం లేదన్నారు. మాధవరం కృష్ణారావు ఒత్తిడితోనే కాపు క్షత్రియ కమ్మ సామాజిక వర్గాలకు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. హైదరబాద్‌లో ఐటి రంగం బాగుంటే వివిధ రంగాలు అభివృద్ధి చెంది ఉపాధి దొరుకుతుందన్నారు.

# తెలంగాణను ఆగం చేసిన వాళ్ళను తరమికొట్టాలి

● చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి ● మేడ్చల్‌కు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎందుకు రాలేదు ● మల్లారెడ్డిది ఆర్భాటం ఎక్కువ అభివృద్ధి తక్కువ ● జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం ● హైదరాబాద్‌కు గోదావరి జిల్లాలను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ● దొరల పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదు ● కాంగ్రెస్ తోనే తెలంగాణ ప్రజలకు న్యాయం ● టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : చెరువుల పక్కన భూములు కొని చెరువులను మింగిన ఘనుడు మల్లారెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని జవహర్ నగర్ లో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రసంగించారు. పేదలపై ప్రతాపం చూపే అధికారులు.. చెరువులను మింగిన మల్లారెడ్డిపై చర్యలెందుకు తీసుకోరని ప్రశ్నించారు. నియోజకవవర్గంలో మల్లారెడ్డి పేదోళ్ల గుడిసెలు కూల్చి వారికి నిలువ నీడ లేకుండా చేసిండు అని విమర్శించారు. జవహర్ నగర్ నుంచి డంపింగ్ యార్డ్ ను తరలించేందుకు కోర్టుకు వెళ్లి ఆదేశాలు తీసుకొచ్చినా కూడా ప్రభుత్వం తరలించలేదన్నారు కేసీఆర్, మల్లారెడ్డి తొడుదొంగల్లా దోచుకుంటున్నారు అని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. టికెట్లు అమ్ముకున్న మల్లారెడ్డికి కేసీఆర్ మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడు. కేసీఆర్ ఎన్ని వందల కోట్లకు టికెట్ అమ్ముకున్నారని విమర్శించారు. మేడ్చల్ కు ఐటీ కంపెనీలు తెస్తామన్న హామీని తుంగలో తొక్కారు అని ఆరోపించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కుంగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆగమైందన్నారు. తెలంగాణను ఆగం చేసిన కేసీఆర్ ను పొలిమేరలు దాటే వరకు తరమాలి అని పిలువునిచ్చారు. తెలంగాణలో పేదల పరిస్థితి దారుణంగా ఉందని, ఈ ధరలు, ఈ పాలనతో బతికే పరిస్థితి లేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలను ఆదుకుంటామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల రూ.2500 అందిస్తామన్నారు. రైతులకు ఇరవై నాలుగు గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రూ.400గా ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఇప్పుడు రూ.1200కు చేరుకుందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికి రూ.12వేలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు.

**మేడ్చల్‌లో :** పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆరెస్ మేడ్చల్ కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇవ్వలేదు అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం మేడ్చల్ లో జరిగిన కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రసంగించారు. పేదోల బిడ్డలు చదువుకుంటే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని అందుకే డిగ్రీ కాలేజీ ఇవ్వలేదని మండిపడ్డారు. మంత్రిగా ఉన్నా మాల్లారెడ్డితో నియోజకవర్గానికి ఎటువంటి ప్రయోజకనం కలుగలేదన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో జరిగిందే తప్ప బీఆరెస్ చేసిందేం లేదని విమర్శించారు.

హైదరాబాద్ కు గోదావరి జలాలను తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ పరిస్థితి ఏంటని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పదేళ్ల బీఆరెస్ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. ప్రజల్ని నమ్మించి మోసం చేసిన కేసీఆర్.. మళ్లీ మూడో సారి ముఖ్యమంత్రిని చేయాలని వస్తుండు అన్నారు. ఈ ఎన్నికలు దేశ చరిత్రను మలువు తిప్పివి అన్నారు. ఇవి దొరల తెలంగాణకు... ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న ఎన్నికలు..దొరల తెలంగాణ కావాలో.. ప్రజా తెలంగాణ కావాలో తేల్చుకోండన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేడ్చల్ కు డిగ్రీ కాలేజీ, వందపడకల హాస్పిటల్ తెచ్చే బాధ్యత మాదన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన ఐదుగురు కార్పొరేటర్లు :** మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని బొడుప్పల్ మున్సిపాలిటీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, ఒకటవ డివిజన్ కార్పోరేటర్ బింగి జంగయ్య యాదవ్,13 వ డివిజన్ కార్పొరేటర్ దానగళ్ల అనితా-యాదగిరి, 20 వ డివిజన్ కార్పొరేటర్ జడిగే మహేందర్ యాదవ్, 24 వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరికలు :** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ లో చేరిన పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రాఘవరావు, మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన చైర్మన్ చల్లా లింగా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

# గజ్వేల్‌లో ఇచ్చే తీర్పు తెలంగాణ ఆత్మగౌరవం పెరిగేలా ఉండాలి

● నా దగ్గర ధైర్యలక్ష్మి మాత్రమే ఉంది ● ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి లేదు ● బంగారు తెలంగాణలో ఏ కుటుంబం బాగుపడింది, కేసీఆర్ కుటుంబం తప్ప ● కేసీఆర్ రియల్ ఎస్టేట్ బ్రోకర్ అయ్యారు ● బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తాను కూడా వర్గల్‌లో ఇల్లుకట్టుకుని ఉన్న పౌల్ట్రీ నడిపిన, ఇక్కడి నాయకులే నన్ను ములుగు ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో టియారెస్‌లో చేర్పించారని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఈటెల రాజేందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరంనర ఇక్కడ టిఆర్ఎస్ లో పని చేసి చేశానని, తరువాత కమలాపూర్ కి వెళ్ళినట్లు తెలిపారు. 20 ఏళ్లు కేసీఆర్ అడుగులో అడుగు వేసిన నన్ను వెళ్లగొట్టాడు.. రాజీనామా చేయమని సవాలు చేస్తే రేషం ఉన్న బిడ్డను కాబట్టి రాజీనామా చేసిన. ఆ తరువాత హుజూరాబాద్ లో ఏం జరిగిందో మీరందరూ చూశారు. ప్రజాస్వామ్యాన్ని చేరబడుతున్నావు కాబట్టి బ్రతికించుకునే కర్తవ్యం ఉందని నీ మీద గజ్వేల్ లో పోటీచేస్తానని సవాలు చేసి వస్తే కేసీఆర్ పారిపోయిండు. నువ్వు నిజంగా సేవ చేస్తే గజ్వేల్ ప్రజల మీద ఎందుకు నమ్మకం లేదు. 10 ఏళ్లల్లో ఎన్ని సార్లు ఈ ప్రజలను కలిశావు. వర్గల్‌లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ కట్టారు? కొత్తగా ఎన్ని తెల్లరేషన్ కార్డులు ఇచ్చావు? ఇచ్చావా నిరుద్యోగ భృతి ?

నోటిఫికేషన్ల కోసం వేచి చూసి చూసి విసిగిపోయారు. 17 పేపర్లు లీకు చేసి చదువుకున్న వారికి కాదు పైరవీకారులకు నౌకరీ వస్తాయని చెప్పారు. పాలనకు అనర్హులు వీరు. ప్రవల్లిక, ముత్యాల శంకర్ లాంటి వాళ్ళు ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నారు. మాట ఇస్తే తలనరుక్కుంట అని చెప్పే కేసీఆర్ ఎందుకు రైతురుణమాఫీ చెయ్యలేదు. డబ్బులు లేకనా ? మనసులేకనా ? మందుసీసా అమ్ముకోకపోతే జీతాలు, పెన్షన్లు కూడా ఇవ్వలేవు కేసీఆర్. కేసీఆర్ చేసిన అప్పుతో వుట్టబోయేబిడ్డ మీద లక్షన్నర అప్పు ఉంది. బీజేపీని మీరు ఆశీర్వదిస్తే తెలంగాణలో ఏ పేద కుటుంబ పెద్ద చనిపోయినా 5 లక్షల భీమా అందిస్తాం. వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ అందిస్తాం. ఇద్దరు ముసలువాళ్లకు పెన్షన్ ఇస్తాం. డబుల్ బెడ్ రూమ్ కట్టించే జిమ్మేదార్ మాది. ఉచిత విద్యా వైద్యం అందిస్తాం. రేషన్ కార్డులు అందిస్తాం. నాకు ఎమ్మెల్యే , మంత్రి పదవి కొత్త కాదు. పదవి కోసం కాదు ఇవన్నీ అందించేందుకు మాకు అవకాశం ఇవ్వమని అడుగుతున్నాం. కేసీఆర్‌ను ఎమ్మెల్యే చేసినందుకు భూములు గుంజుకొని రియల్ ఎస్టేట్ బ్రోకర్ అయ్యారు. రైతులు అడ్డా కూలీలుగా మారారు. కుటుంబాలు మలమల మాడుతున్నాయి. బంగారు తెలంగాణలో ఏ కుటుంబం బాగుపడింది, ఒక్క మీ కుటుంబం తప్ప. నా దగ్గర ధైర్యలక్ష్మి మాత్రమే ఉంది. ధాన్యలక్ష్మి, ధనలక్ష్మి లేదు. కేసీఆర్ డబ్బులు ఇస్తారు తీసుకోండి, ప్రమాణం చేయమంటే లోపల ధర్మం కోసం ప్రమాణం చెయ్యి, పైపైకి వాళ్ళు చెప్పినట్టు ప్రచారం చేయండి. ఓటు మాత్రం కమలంపువ్వు గుర్తుకు వేయండి. గజ్వేల్‌లో మీరు ఇచ్చే తీర్పు తెలంగాణ ఆత్మగౌరవం పెరిగేలా ఉండాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ పాతరోజులే రిపీట్

● కరెంట్ కావాలా...? కాంగ్రెస్ కావాలా రైతులు ఆలోచించాలి ● పాలమూరు రంగారెడ్డి ద్వారా కృష్ణా జలాలు తెచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం ● మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం రాగానే అర్హులందరికి తెల్ల రేషన్‌కార్డులు అందజేస్తాం ● మొయినాబాద్, వికారాబాద్, మర్పల్లిలో నిర్వహించిన రోడ్‌షోలలో పాల్గొన్న కేటీఆర్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే తెల్లరేషన్ కార్డు ఉన్న అందరికీ కేసీఆర్ ధీమా పేరుతో భీమా ఇస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు.గురువారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్, వికారాబాద్ జిల్లా వికారాబాద్,మర్పల్లిలో రోడ్‌షోలు నిర్వహించారు.ఈ రోడ్‌షోలలో కేటీఆర్ పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు.చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే కాలె యాదయ్య,వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్‌లకు కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ రోడ్ షోలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ వాళ్ల మాటలు నమ్మితే ఆగమైపోతామని,మన రాష్ట్రాన్ని దొంగల చేతిలో పెడదామా? కరెంట్ కావాలా? కాంగ్రెస్ కావాలా? ఈ ప్రాంత రైతులు ఆలోచించాలన్నారు. అభివృద్ధి మా కులం, సంక్షేమం మా మతమన్నారు. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కాంగ్రెస్సోళ్లు ఢిల్లీ వెళ్లి చెప్పాలి, మళ్లీ ఆ పాత రోజులు మనకొద్దని ఆయన పేర్కొన్నారు. సంవత్సరంలోపు పాలమూరు రంగారెడ్డి ద్వారా కృష్ణా జలాలు తెచ్చి ఈ ప్రాంతంను సస్యశ్యామలం చేస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి మహిళకు 3 వేల రూపాయలు సాయం, ప్రతి ఇంటికి సన్న బియ్యం,ఆరోగ్య శ్రీ ద్వారా రూ.15 లక్షల ఆర్థిక సాయం, అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పిస్తామని పేర్కొన్నారు. రైతు బంధు ద్వారా 73 లక్షల రైతులకు సాయం, 5 లక్షల రైతు భీమా.” కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.అనంతరం రోడ్‌షో వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల కేంద్రంలో జరిగింది.మర్పల్లిలో జరిగిన రోడ్‌షోలో కేటీఆర్ మాట్లాడుతూ అతి స్వల్పకాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు.తొమ్మిదిన్నరేళ్లలో మాకు దొరికింది ఆరున్నరేళ్లేనని, ఈ ఆరున్నరేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు తెలుసన్నారు.మర్పల్లి,బంటారం ప్రజలు 2014కు ముందు మీ జిల్లా ఎలా ఉండేదో ఆలోచించాలన్నారు. వికారాబాద్ జిల్లాను సాకారం చేసిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆయన పేర్కొన్నారు.ఈ ఎన్నికలు వ్యక్తుల మధ్య కాదని పార్టీల మధ్య జరుగుతు న్నాయన్నారు. కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణను తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు.టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాదు రేటెంత రెడ్డిగా మారిపోయారని ఆయన ఎద్దేవ చేశారు.రూ.50కోట్లతో దొరికిపోయిన ఆ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతానని కలలు కంటున్నారని అన్నారు.ఎన్నికలు రాగానే కాంగ్రెస్ వాళ్లు వరసలు కలుపుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ వాళ్ల తియ్యని మాటలు నమ్మొద్దని ఆయన ప్రజలను కోరారు.గతంలో రూ.200 పింఛను ఇవ్వనోళ్లు ఇప్పుడు రూ.వేలు ఇస్తామంటే ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. మంచిగా పనిచేసే ప్రభుత్వానికి మూడోసారి అవకాశం ఇవ్వాలని,మనవాడే సీఎంగా ఉండాలని,మా మీద గులిగినా కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు.ఈ రోడ్‌షోలలో మంత్రి మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎంపి డా.గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల, వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థులు కాలె యాదయ్య, డా.మెతుకు ఆనంద్,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో

# ప్రత్యర్థులు వీళ్లే

## నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వివిధ పార్టీలు అభ్యర్థులు




### ఉమ్మడి ఆదిలాబాదు జిల్లా

| | | | | |
|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | జోగు రామన్న | కంది శ్రీనివాసరెడ్డి | పాయల్ శంకర్ | |
| బోథ్ | అనిల్ జాదవ్ | ఆడె గజేందర్ | బాపూరావు | |
| నిర్మల్ | ఇంద్రకరణ్‌రెడ్డి | శ్రీహరిరావు | మహేశ్వర్‌రెడ్డి | |
| ముథోల్ | విఠల్‌రెడ్డి | నారాయణరావ్ | రామారావు | |
| ఖానాపూర్ | జాన్సన్ నాయక్ | వెడ్మ బొజ్జు | రాథోడ్ రమేశ్ | |
| మంచిర్యాల | దివాకర్‌రావు | ప్రేంసాగర్‌రావు | రఘునాథ్ | |
| బెల్లంపల్లి | దుర్గం చిన్నయ్య | గడ్డం వినోద్ | శ్రీదేవి | |
| చెన్నూర్ | బాల్క సుమన్ | వివేకానంద్ | దుర్గం అశోక్ | |
| సిర్పూర్ | కోనేరు కోనప్ప | రావి శ్రీనివాస్ | హరీశ్ బాబు | ప్రవీణ్‌కుమార్ |
| ఆసిఫాబాద్ | కోవ లక్ష్మి | శ్యాంనాయక్ | ఆత్మారామ్ | |

### ఉమ్మడి నిజామాబాద్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| నిజామాబాద్ అర్బన్ | బిగాల గణేశ్ గుప్తా | షబ్బీర్ అలీ | సూర్యనారాయణ |
| నిజామాబాద్ రూరల్ | బాజిరెడ్డి గోవర్ధన్ | డాక్టర్ భూపతిరెడ్డి | దినేష్‌కుమార్ |
| ఆర్మూర్ | జీవన్‌రెడ్డి | వినయ్‌రెడ్డి | పైడి రాకేష్‌రెడ్డి |
| బాల్కొండ | ప్రశాంత్‌రెడ్డి | సునీల్‌రెడ్డి | అన్నపూర్ణమ్మ |
| కామారెడ్డి | కేసీఆర్ | రేవంత్‌రెడ్డి | వెంకట రమణారెడ్డి |
| ఎల్లారెడ్డి | జాజాల సురేందర్ | కె మదన్ మోహన్ | బి. సుభాష్‌రెడ్డి |
| జుక్కల్ | హన్మంత్ సింధే | లక్ష్మీకాంత్ రావు | అరుణతార |
| బోధన్ | మహ్మద్ షకీల్ | సుదర్శన్‌రెడ్డి | మోహన్‌రెడ్డి |
| బాన్సువాడ | పోచారం | రవీందర్‌రెడ్డి | లక్ష్మీనారాయణ |

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| జగిత్యాల | డాక్టర్ సంజయ్ | జీవన్‌రెడ్డి | భోగ శ్రావణి |
| ధర్మపురి | కొప్పుల ఈశ్వర్ | లక్ష్మణ్‌కుమార్ | ఎస్.కుమార్ |
| కోరుట్ల | డాక్టర్ సంజయ్ | నర్సింగరావు | అర్వింద్ |
| మంథని | పుట్టమధు | శ్రీధర్‌బాబు | సునీల్‌రెడ్డి |
| పెద్దపల్లి | మనోహర్‌రెడ్డి | విజయరమణారావు | ప్రదీప్‌కుమార్ |
| రామగుండం | కోరుకంటి చందర్ | ఠాగూర్ | సంధ్యారాణి |
| కరీంనగర్ | గంగుల కమలాకర్ | శ్రీనివాస్ | బండి సంజయ్ |
| మానకొండూర్ | రసమయి | సత్యనారాయణ | ఆరెపల్లి మోహన్ |
| సిరిసిల్ల | కేటీఆర్ | కేకే మహేందర్‌రెడ్డి | రాణిరుద్రమ |
| వేములవాడ | లక్ష్మీనర్సింహారావు | ఆది శ్రీనివాస్ | వికాస్‌రావు |
| హుజూరాబాద్ | పాడి కౌశిక్‌రెడ్డి | ప్రణవ్‌బాబు | ఈటల రాజేందర్ |
| చొప్పదండి | రవిశంకర్ | సత్యం | బొడిగే శోభ |
| హుస్నాబాద్ | సతీష్‌కుమార్ | పొన్నం ప్రభాకర్ | శ్రీరాంచక్రవర్తి |
| కోరుట్ల | డాక్టర్ సంజయ్ | నర్సింగరావు | అర్వింద్ |

### ఉమ్మడి మెదక్ జిల్లా

| | | | | |
|---|---|---|---|---|
| జహీరాబాద్ | మాణిక్ రావు | చంద్రశేఖర్ | రామచంద్ర | |
| సంగారెడ్డి | చింతా ప్రభాకర్ | జగ్గారెడ్డి | పులిమామిడి రాజు | |
| పటాన్‌చెరు | మహిపాల్ రెడ్డి | శ్రీనివాస్ గౌడ్ | నందీశ్వర్ గౌడ్ | నీలం మధు |
| నారాయణఖేడ్ | భూపాల్ రెడ్డి | సంజీవరెడ్డి | సంగప్ప | |
| ఆందోల్ | క్రాంతి కిరణ్ | రాజనర్సింహ | బాబు మోహన్ | |
| మెదక్ | పద్మాదేవేందర్‌రెడ్డి | రోహిత్‌రావు | విజయ్‌కుమార్ | |
| సిద్దిపేట | హరీశ్ రావు | పూజల హరికృష్ణ | శ్రీకాంత్ రెడ్డి | |
| నర్సాపూర్ | సునీతారెడ్డి | ఆవుల రాజిరెడ్డి | ఎ.మురళీయాదవ్ | |
| దుబ్బాక | ప్రభాకర్‌రెడ్డి | శ్రీనివాస్‌రెడ్డి | రఘునందన్‌రావు | |
| గజ్వేల్ | కేసీఆర్ | నర్సారెడ్డి | ఈటల రాజేందర్ | |

### ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

| | | | |
|---|---|---|---|
| కొడంగల్ | పట్నం నరేందర్‌రెడ్డి | రేవంత్‌రెడ్డి | బంటు రమేశ్ |
| నారాయణపేట | రాజేందర్‌రెడ్డి | చిట్టెం పర్నికారెడ్డి | రతంగ్‌పాండురెడ్డి |
| నాగర్‌కర్నూల్ | మర్రి జనార్దన్‌రెడ్డి | రాజేష్‌రెడ్డి | లక్ష్మణ్‌గౌడ్, జనసేన |
| కొల్లాపూర్ | హర్షవర్ధన్‌రెడ్డి | జూపల్లి కృష్ణారావు | ఎల్లేని సుధాకర్‌రావు |
| అచ్చంపేట | గువ్వల బాలరాజు | వంశీకృష్ణ | సతీష్ మాదిగ |
| కల్వకుర్తి | జైపాల్‌యాదవ్ | నారాయణరెడ్డి | తల్లోజు ఆచారి |
| వనపర్తి | నిరంజన్‌రెడ్డి | మేఘారెడ్డి | అనుజ్ఞారెడ్డి |
| మక్తల్ | రామ్మోహన్‌రెడ్డి | వాకిటి శ్రీహరి | జలంధర్‌రెడ్డి |
| గద్వాల | కృష్ణమోహన్‌రెడ్డి | సరిత | బోయశివారెడ్డి |
| అలంపూర్ | కె.విజయుడు | సంపత్ కుమార్ | రాజగోపాల్ |
| షాద్‌నగర్ | అంజయ్య యాదవ్ | వీర్లపల్లి శంకర్ | అందె బాబయ్య |
| మహబూబ్‌నగర్ | శ్రీనివాస్‌గౌడ్ | శ్రీనివాస్‌రెడ్డి | మిథున్‌రెడ్డి |
| దేవరకద్ర | వెంకటేశ్వర్‌రెడ్డి | మధుసూదన్‌రెడ్డి | కొండా ప్రశాంత్‌రెడ్డి |
| జడ్చర్ల | లక్ష్మారెడ్డి | అనిరుధ్‌రెడ్డి | చిత్తరంజన్‌దాస్ |

### ఉమ్మడి నల్గొండ జిల్లా

| | | | |
|---|---|---|---|
| ఆలేరు | గొంగిడి సునీత | బీర్ల ఐలయ్య | పడాల శ్రీనివాస్ |
| నకిరేకల్ | చిరుమర్తి లింగయ్య | వేముల వీరేశం | మొగిలయ్య |

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
17 నవంబర్ 2023




# తెలంగాణ ఎన్నికల పర్వం




## ఉమ్మడి నల్గొండ జిల్లా

**మిర్యాలగూడ:** భాస్కర్‌రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రంగారెడ్డి

**నాగార్జునసాగర్:** నోముల భగత్, జయవీర్‌రెడ్డి, నివేదితారెడ్డి

**దేవరకొండ:** రవీంద్రకుమార్, బాలునాయక్, లాలునాయక్

**నల్గొండ:** భూపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్

**హుజూర్‌నగర్:** సైదిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, చల్లా శ్రీలతారెడ్డి

**తుంగతుర్తి:** గాదరి కిషోర్, మందుల సామేలు, రామచంద్రయ్య

**కోదాడ:** మల్లయ్య యాదవ్, పద్మావతిరెడ్డి, సతీష్‌రెడ్డి, జనసేన

**మునుగోడు:** ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి

**భువనగిరి:** పైళ్ల శేఖర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి

**సూర్యాపేట:** జగదీష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

**కూకట్‌పల్లి:** మాధవరం కృష్ణారావు, బండి రమేశ్, ప్రేమకుమార్ (జనసేన

**కుత్బుల్లాపూర్:** కేపీ వివేకానంద్, హన్మంత్‌రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్

**ఉప్పల్:** బండారి లక్ష్మారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ప్రభాకర్

**మేడ్చల్:** మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్, సుదర్శన్‌రెడ్డి

**ఎల్బీనగర్:** సుధీర్‌రెడ్డి, మధుయాష్కిగౌడ్, సామ రంగారెడ్డి

**మల్కాజిగిరి:** మర్రి రాజశేఖర్‌రెడ్డి, మైనంపల్లి, ఎన్.రామ్‌చందర్‌రావు

**శేరిలింగంపల్లి:** అరికపూడి గాంధీ, జగదీశ్వర్ గౌడ్, రవి కుమార్

**చేవెళ్ల:** కాలె యాదయ్య, పామెన భీంభరత్, కె.ఎస్. రత్నం

**ఇబ్రహీంపట్నం:** మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, దయానంద్‌గౌడ్

**మహేశ్వరం:** సబితా ఇంద్రారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, శ్రీరాములు యాదవ్

**వికారాబాద్:** మెతుకు ఆనంద్, ప్రసాద్‌కుమార్, పి.నవీన్‌కుమార్

**తాండూరు:** రోహిత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, శంకర్‌గౌడ్ (జనసేన)

**పరిగి:** మహేశ్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మారుతీకిరణ్

**రాజేంద్రనగర్:** ప్రకాశ్ గౌడ్, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి

## ఉమ్మడి వరంగల్ జిల్లా

**వరంగల్ పశ్చిమ:** వినయ్‌భాస్కర్, నాయిని రాజేందర్, రావు పద్మ

**వరంగల్ తూర్పు:** నరేందర్, కొండా సురేఖ, ప్రదీప్‌రావు

**వర్ధన్నపేట:** అరూరి రమేష్, కేఆర్ నాగరాజు, కొండేటి శ్రీధర్

**పరకాల:** చల్లా ధర్మారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, కాళీప్రసాదరావు

**పాలకుర్తి:** దయాకర్‌రావు, యశస్వినిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి

**జనగామ:** రాజేశ్వర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దశమంత రెడ్డి

**స్టేషన్ ఘనపూర్:** కడియం శ్రీహరి, ఇందిర, విజయ రామారావు

**డోర్నకల్:** రెడ్యానాయక్, రాంచంద్రునాయక్, భూక్యా సంగీత

**భూపాలపల్లి:** వెంకటరమణారెడ్డి, సత్యనారాయణ, చందుపట్ల కీర్తిరెడ్డి

**ములుగు:** బడే నాగజ్యోతి, ధనసరి సీతక్క, ప్రహ్లాద్ నాయక్

**మహబూబాబాద్:** శంకర్‌నాయక్, మురళీనాయక్, హుస్సేన్ నాయక్

**నర్సంపేట:** సుదర్శన్ రెడ్డి, మాధవరెడ్డి, పుల్లారావు

**పినపాక:** రేగా కాంతారావు, పాయం వెంకటేశ్వర్లు, పొడియం బాలరాజు

**ఇల్లెందు:** హరిప్రియ, కోరం కనకయ్య, రవీంద్రనాయక్

**ఖమ్మం:** పువ్వాడ అజయ్, తుమ్మల నాగేశ్వరరావు, రామకృష్ణ, జనసేన

**పాలేరు:** ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవికుమార్, తమ్మినేని

**మధిర:** లింగాల కమల్‌రాజ్, భట్టి విక్రమార్క, విజయరాజు

**వైరా:** మదన్‌లాల్, రాందాస్ నాయక్, సంపత్, జనసేన

**సత్తుపల్లి:** వెంకటవీరయ్య, మట్టా రాగమయి, రామలింగేశ్వరరావు

**కొత్తగూడెం:** వెంకటేశ్వరరావు, కూనంనేని, సురేందర్‌రావు

**అశ్వారావుపేట:** నాగేశ్వరరావు, ఆదినారాయణ, ఉమాదేవి, జనసేన

**భద్రాచలం:** తెల్లం వెంకట్రావు, పొదెం వీరయ్య, కుంజా ధర్మా

## ఉమ్మడి హైదరాబాదు జిల్లా

**ఖైరతాబాద్:** దానం నాగేందర్, విజయారెడ్డి, రామచంద్రారెడ్డి

**ముషీరాబాద్:** ముఠా గోపాల్, అంజన్‌కుమార్, పూస రాజు

**కార్వాన్:** మిత్ర కృష్ణ, ఉస్మాన్, అమర్‌సింగ్, కౌసర్

**నాంపల్లి:** ఆనంద్, ఫిరోజ్ ఖాన్, రాహుల్, మాజిద్

**బహదూర్‌పుర:** ఇనాయత్, రాజేశ్, నరేశ్, ముబీన్

**జూబ్లీహిల్స్:** గోపీనాథ్, అజహరుద్దీన్, దీపక్‌రెడ్డి, రషీద్

**చాంద్రాయణగుట్ట:** సీతారాంరెడ్డి, బోయ నగేశ్, మహేందర్, అక్బరుద్దీన్

**సికింద్రాబాద్:** పద్మారావు, సంతోష్‌కుమార్, సారంగపాణి

**అంబర్‌పేట:** కాలేరు వెంకటేష్, కృష్ణయాదవ్, రోహిణ్‌రెడ్డి

**సనత్‌నగర్:** తలసాని, కోట నీలిమ, మర్రి శశిధర్‌రెడ్డి


**చార్మినార్:** సలావుద్దీన్, ముజీబుల్లా, మెఘారాణి, మీర్ జుల్ఫీకర్

**యాకుత్‌పుర:** సుందర్ రెడ్డి, రవిరాజు, వీరేందర్, జాఫర్

**మలక్‌పేట:** అజిత్‌రెడ్డి, షేక్ అక్బర్, సురేందర్‌రెడ్డి, అహ్మద్ బలాల

**గోషామహల్:** నందకిశోర్, సునీతారావు, రాజాసింగ్

**కంటోన్మెంట్:** లాస్య నందిత, జీవీ వెన్నెల, ఎన్. శ్రీగణేశ్







# ప్రజాకవి కాళోజీ బయోపిక్

జైనీ క్రియేషన్స్ పతాకంపై మూలవిరాట్, పద్మ,రాజ్ కుమార్, స్వప్న నటీ నటులుగా అమ్మ నీకు వందనం, క్యాంపస్ అంపశయ్య', ప్రణయ వీధుల్లో', వంటి ప్రయోజనాత్మక ' సినిమాలు తీసిన ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో శ్రీమతి విజయలక్ష్మి జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్!. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్భంగా చిత్ర టీజర్, ట్రైలర్ ను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణ మూర్తి, రంగారెడ్డి ఇన్కంటాక్స్ చీఫ్ కమీషనర్ నరసింహప్ప, తెలంగాణ సాంస్కృతిక సంచాలకులు మామిడి హరికృష్ణ, నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, సీనియర్ జర్నలిస్ట్ ప్రభు, దర్శకులు వి.యన్ ఆదిత్య, దర్శకులు వేణు ఉడుగుల, రిజిస్ట్రేషన్స్ ఐ.జీ వేముల శ్రీనివాస్, రచయిత్ర అమృత లత లతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన రచయితలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రజాకవి కాళోజీకి జ్యోతి ప్రజ్వాలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ..బ్రిటీష్ డైరెక్టర్ రిచర్డ్ ఆటిన్ బరో మహాత్మాగాంధీ బయోపిక్ తీసి తన జన్మ ధన్యం చేసుకొన్నాడు. అల్లూరి సీతారామరాజు సినిమా తీసిన కృష్ణ గారు నభూతో న భవిష్యత్ అని తన జన్మ ధన్యం చేసుకొన్నాడు. ప్రజాకవి అయిన కాళోజీ నారాయణ అనే వ్యక్తి ఒక మామూలు వ్యక్తి కాదు ఒక శక్తి.తను తెలంగాణ కొరకు ఉద్యమాలే ఊపిరిగా బతికాడు. పేద ప్రజలకొరకు అహర్నిశలు కష్టపడుతూ వారికి అండగా నిలబడిన గొప్ప వ్యక్తి. అలాంటి వ్యక్తి గురించి సినిమా తియ్యాలి అంటే గట్స్ కావాలి.అలాంటి వ్యక్తి పై కాళోజీ బయోపిక్ పేరుతో సినిమా తీసిన ప్రభాకర్ జైనీ దంపతులు కూడా వారి జన్మ ధన్యం అయిందనుకుంటున్నాను. ప్రపంచంలో ఎం జరిగినా ఆది తన బాధ గా భావించే శ్రీ శ్రీ గారు కాళోజీ గారు రచించిన నా గొడవ నవల చూసి ఇది కాళోజీ గొడవ కాదు విశ్వ జగత్ గొడవ అన్నారంటే కాళోజీ గారు ఎంత గొప్ప వ్యక్తో మనం అర్థం చేసుకోవచ్చు.

# స్కిన్ మాఫియాని బయటపెట్టే మై నేమ్ ఈజ్ శృతి



దేశముదురు సినిమాతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన హన్సిక అనతికాలంలోనే అగ్రకథానాయికగా గుర్తింపును సొంతం చేసుకున్నది. పలు సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్గా నటించిన ఆమె కథానాయికగా నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రం మై నేమ్ ఈజ్ శృతి. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో వైష్ణవి ఆర్ట్స్ పతాకంపై బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించారు. నవంబర్ 17న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోన్న సందర్భంగా.. హీరోయిన్ హన్సిక మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు. హన్సిక మాట్లాడుతూ.. థ్రిల్లర్ చిత్రాలను చాలా ఎంజాయ్ చేస్తున్నాను. స్కిన్ మాఫియా ముప్పును స్పృశించే డార్క్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ నేపథ్యంలో సినిమా చేయడం ఇదే తొలిసారి. నా పాత్ర ఇందులో ఓ ట్రాప్లో పడుతుంది. శృతి యాడ్ ఏజెన్సీలో పనిచేస్తోంది. ఆమె తనకు తానుగా బెయిల్ తెచ్చుకుంటుందా? లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. శృతి ఒక పోరాట యోధురాలు, ఆమెకు ఆత్మవిశ్వాసం ఎక్కువ. దేనికీ వెనకడుగు వేయదు. ఎలాంటి అడ్డంకులు వచ్చినా వాటిని దాటుకుంటూ వెళ్తుంది. అలాంటి శృతికి ఓ భయంకరమైన, అధిగమించలేదని సమస్య ఎదురవుతుంది? దాని నుండి శృతి ఎలా బయటపడింది అనేదే ఈ చిత్ర కాన్సెప్ట్. మా అమ్మ డెర్మటాలజిస్ట్. ఈ సినిమా చేసే క్రమంలో నిజంగా స్కిన్ మాఫియా ఉందా? అని అమ్మను అడిగాను. తను కూడా ఎక్కడో ఇలాంటి ఘటన జరిగినట్లు చదివానని చెప్పింది. ఈ మాఫియా ద్వారా సామాన్యుడి జీవితంలో చీకటి వ్యాపిస్తుంది. ఈ సినిమా కోసం దర్శకుడు శ్రీనివాస్ ఓంకార్ పరిశోధన చేస్తున్న సమయంలో కొన్ని అనుకోని సంఘటనలను ఫేస్ చేశారు. ఇటువంటి సున్నితమైన అంశాన్ని టచ్ చేస్తూ.. సినిమా చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఊహించని ట్విస్టతో.. చూస్తున్న ప్రతి ఒక్కరికీ థ్రిల్ ఇస్తుందీ సినిమా. ఇలాంటి థ్రిల్లర్ స్పేస్లో భాగమైనందుకు చాలా హ్యాపీగా అనిపించింది. ఫైనల్ అవుట్పుట్తో చూసి చాలా హ్యాపీ. సాంకేతికంగానూ ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. మార్క్ కె రాబిన్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ హైలెట్గా ఉంటుంది అని తెలిపారు.



# సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ఫిలింఛాంబర్ సపోర్ట్

గత పది సంవత్సరాల నుండి ఫిలిం ఇండస్ట్రీకి ఎంతో సపోర్టా ఉండి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, బీ ఆర్ ఎస్ పార్టీకి సపోర్ట్ చేయాలని మేమందరం నిర్ణయించుకున్నాం. సినీ కార్మికులందరూ కూడా మీ ఏరియాలో ఉండే బి.ఆర్.ఎస్ ఎం.ఎల్.ఏ అభ్యర్థులకు ఈనెల 30న జరిగే పోలింగ్లో అందరూ పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుకుంటున్నాం. చిత్ర పరిశ్రమకు ఏ అవసరం ఉన్నా టికెట్ రేట్లు, స్పెషల్ షో, షూటింగ్ లొకేషన్ పర్మిషన్స్, ఇంకా ఎలాంటి అవసరాలున్నా ప్రభుత్వం తరఫున స్పందించి కేటీఆర్, హరీశ్రావు, తలసాని శ్రీనివాస్యాదవ్, శ్రీనివాస్గౌడ్, మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, పద్మారావుగౌడ్, ప్రకాష్ గౌడ్ తదితరులు త్వరితగతిన స్పందించి సీఎం దగ్గరకు తీసుకెళ్ళి సినీ కార్మికులకు కావాల్సిన డబుల్ బెడ్రూమ్స్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్, ఆసరా ఫించన్లు, దివ్యాంగుల పెన్షన్లు, స్టూడియో రన్ అవ్వడానికి 24 గంటల కరెంట్.. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం ఇక్కడ ఉండే ప్రజల్లో ఆంధ్ర, తెలంగాణ ఎవరినైనా సోదర భావంతో కలిసి మెలసి ఉండాలని 10 సంవత్సరాలు ఒక్కతాటిపై నడిపించారు. హైదరాబాద్లో గత పదేళ్ళ కాలంలో ఒక చిన్న గొడవ కూడా జరగకుండా ఉండే విధంగా నడిపిస్తున్నారు. సిటీలో సాఫీగా వెళ్ళేందుకు ఫ్లైఓవర్ నిర్మాణం జరిపించారు. మరింత అభివృద్ధి సాధించాలి అంటే బీ ఆర్ ఎస్ కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ ఫిలింఛాంబర్ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణగౌడ్ తెలిపారు.




# రాజు యాదవ్ టైటిల్ సాంగ్



బుల్లి తెర కమల్ హాసన్గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చర్మ్మ డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ను నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్కు అద్భుతమైన స్పందన లభించింది. చిత్ర యూనిట్ ఫస్ట్ సింగిల్-రాజు యాదవ్ చూడు ని విడుదల ద్వారా మ్యూజికల్ జర్నీ ప్రారంభించింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ ఈ పాటని లాంచ్ చేశారు. హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజికల్ మెలోడీని అందించగా, రామ్ మిరియాల తన అద్భుతమైన వాయిస్ తో మరింత అందంగా ఆలపిచారు. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ లిరిసిస్ట్ చంద్రబోస్ లిరిక్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.







# జైగణేష్ ఫస్ట్ లుక్ పోస్టర్

మలయాళ స్టార్ ఉన్ని ముకుందన్, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న 'జైగణేష్' సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ నేడు విడుదలైంది. రంజిత్ శంకర్ దర్శకత్వంలో యుఎమ్ఎఫ్ డ్రీమ్స్ ఎన్ బియాండ్ ప్రొడక్షన్ నిర్మాణంలో రూపొందుతోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, ఒరియా వంటి ఐదుభాషల్లో థియేటర్లలో, వేసవి 2024 లో విడుదలకాబోతుంది. 'జైగణేష్' సినిమా లో ఉన్ని ముకుందన్ పాత్ర అత్యంత ఛాలెంజింగ్లో ఒకటిగా చెప్పబడింది, పిల్లలు, పెద్దలు మెచ్చేవిధంగా థ్రిల్లింగ్ బ్యాక్డ్రాప్తో ఫ్యామిలీ ఎంటర్టైనర్లో రూపొందుతోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం, రంజిత్ శంకర్ కు చెందిన డ్రీమ్స్ ఎన్ బియాండ్ ప్రొడక్షన్స్ ,ఉన్ని ముకుందన్ ఫిలిమ్స్ భాగస్వామ్యంతో రూపొందించబడుతోంది. మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో జోమోల్ కొంత విరామం తర్వాత క్రిమినల్ లాయర్గా ప్రత్యేకంగా కన్పిస్తున్నారు. ఇందులో హరీష్ పేరడి, అశోక్, రవీంద్ర విజయ్, నందు తదితరులు ఉన్నారు.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**